తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 333 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం మార్చి 11, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం
- మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం
-39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం
-అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం
-మూసీకి నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి సన్మానం
- మీడియా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్ఆర్ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు వివరాలు 2లో

## ప్రధాని మోడీ, ఓం ప్రకాష్ బిర్లాతో ఎంపి ఈటల రాజేందర్ భేటీ



**న్యూఢిల్లీ,మార్చి 10(తెలుగు - వెలుగు):**బిజెపి ముఖ్యనేత, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రధాని నరేంద్ర మోడీ,లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లాతో భేటీ అయ్యారు. సోమవారం ఢిల్లీలోని కుటుంబసమేతంగా వెళ్లి వారిని కలిశారు. తెలంగాణ బిజెపికి కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈటల రాజేందర్ బిజెపి ముఖ్య నేతలను కలవ డం ప్రాధాన్యత సంతరించు కున్నది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఈటల రాజేందర్ పేరు ఖరారు అ యిందని,అందుకే అధిష్టానం పెద్దల ఆశీర్వాదం తీసుకునేందుకు కుటుంబ సమేతంగా ఢిల్లీకి వెళ్లా రని చర్చించుకుంటున్నారు. కాగా, ఈ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్ రావుతో పాటు పలు వురు నాయకులు ప్రయత్నం చేయగా.. అధి ష్టానం మాత్రం ఈటలవైపే మొగ్గు చూపిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇస్తే బిజి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినట్లవుతుందని బిజెపి అగ్రనాయకులు భావిస్తున్నట్లు సమాచారం.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

☛తొలిరోజు గవర్నర్ ప్రసంగం ☛అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



## రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

☛ఆయన వల్లే కోవర్డుల టాపిక్ తెచ్చిన రాహుల్☛గతంలోనే దాసోజుకు ఎమ్మెల్సీ ఇద్దాంమనుకున్నాం.. బీజేపీ అడ్డుకుంది : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** రేవంత్ రెడ్డికి ఢిల్లీలో పనిపోయిందని.. అక్కడ ఎవరూ రేవంత్‌రెడ్డిని ఖాతరు చేయడం లేదని.. ఆయన గురించి తెలిసినందువల్లే రాహుల్‌గాంధీ కోవర్టుల టాపిక్ తీసుకొచ్చారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ



ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్ఎస్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ వివరాలు 2లో




## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం వివరాలు 2లో

## ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

☛సుభాష్‌శర్మకు ఉరిశిక్ష.. మిగిలిన వారికి యావజ్జీవ శిక్ష



**నల్గొండ,10(తెలుగు - వెలుగు):** రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మిర్యాలగూడ పెరుమాళ్ల ప్రణయ్ హత్య కేసులో తుది తీర్పును సోమవారం నల్లగొండ కోర్టు వెల్లడించింది. ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. నిందితులు అందరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సీ, ఎస్టీ సెషన్స్ రెండో అదనపు న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. 302, 120 ఐపీసీ, 109, 1989 సెక్షన్ ఐపీసీ ఇండియన్ ఇండియన్ ఆర్మ్ యాక్ట్ 1959 ప్రకారం శిక్ష విధించింది. శిక్ష తగ్గించాలని న్యాయమూర్తిని ఈ సందర్భంగా నేరస్తులు వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని కొందరు నేరస్తులు న్యాయ స్థానానికి తెలిపారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ.. అయితే ఏ2 సుభాష్ శర్మకు నల్గొండ కోర్టు ఉరిశిక్ష విధించింది. ప్రణయ్ హత్యలో సుభాష్ శర్మ కీలకపాత్ర పోషించాడు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధిస్తూ నల్గొండ కోర్టు తీర్పు వివరాలు 2లో



## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**యాదగిరిగుట్ట,మార్చి 10(తెలుగు - వెలుగు):**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా యాగ శాలలో నిర్వహిస్తున్న మహాపూర్ణాహుతికి హాజరయ్యారు. అదేవిధంగా చక్రతీర్థ స్నానంలో పాల్గొన్నారు. అంతకుముందు కొండపైన వీవీఐపీ అతిథి గృహ వద్దకు వివరాలు 2లో

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక వివరాలు 2లో

## ప్రణయ్ హత్యకేసులో బాధితులకు న్యాయం: రంగనాథ్

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. హత్య జరిగిన సమయంలో జిల్లా ఎస్పీగా పనిచేసిన రంగనాథ్ ఈ తీర్పుపై స్పందించారు. ఈ కేసులో కీలక విషయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆలస్యం అయినా.. బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని చెప్పడానికి తాజా తీర్పు నిదర్శనం అన్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సాక్షులకు ఆయన అభినందలు తెలిపారు. ప్రస్తుతం రంగనాథ్.. హైడ్రా కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.ద

## ఇందిరమ్మ ఇండ్లకు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి.అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి బ్యాటరీ వాహనంపై స్వామివారి మాడ వీధుల గుండా స్వయంభు పంచనరసింహస్వామి వారి దర్శించుకునేందుకు ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ ఉత్తర దిశలో ఏర్పాటు చేసిన యాగశాలలకు వెళ్లి పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం గర్భగుడిలో స్వయంభు నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది

### - ఎప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుంది: విజయశాంతి

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుందని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.'నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చాను. పార్టీ హైకమాండ్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదు. ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలనుకుంటుందో అదే ఇస్తుంది. పార్టీలో ఉన్నవారందరూ కాస్త ఓపిక పట్టాలి. పార్టీ నాకు ఎప్పుడు బాధ్యతలు అప్పగిస్తుందో.. అప్పుడే మాట్లాడాలి.. పని చేయాలి అని అనుకున్నాను. అవకాశం కోసం ఎదురు చూశాను. కాంగ్రెస్ పార్టీలో ఒక సిస్టమ్ ఉంది. అది మీరకుండా ప్రతిఒక్కరూ పనిచేయాల్సి ఉంటుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పోరాడుతాం' అని అన్నారు.



## ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా' అని సీఎం పేర్కొన్నారు. అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోష పడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఏ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. ఇప్పటికే జైల్లో ముగ్గురు నిందితులు శిక్ష అనుభవిస్తున్నారు. ఉగ్రవాది అస్గర్ అలీకి సుపారీ ఇచ్చి ప్రణయ్‌ను అమృత తండ్రి హత్య చేయించాడు. ఏడుగురితో ఓ గ్యాంగ్‌ను అస్గర్ అలీ ఏర్పాటు చేశాడు. గుజరాత్ మాజీ హోంమంత్రి హరెన్ పాండ్యా హత్య కేసులో నిందితులతో కలిపి అస్గర్ అలీ గ్యాంగ్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా.. పెరుమాళ్ల ప్రణయ్ హత్యకేసులో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్‌కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2018 సెప్టెంబర్ 14వ తేదీన హత్యకు ప్రణయ్ గురయ్యాడు. గర్భవతిగా ఉన్న భార్య అమృతను నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి.. తిరిగి వస్తుండగా.. దుండగులు ప్రణయ్‌పై కత్తులతో దాడి చేసి హతమార్చారు. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను మారుతీరావు హత్య చేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసుశాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి 1600పేజీల్లో చార్జిషీట్ నివేదికను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్యకేసుల్లో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించి, 2019 జూన్ 12 వ తేదీన చార్జిషీట్ దాఖలు చేయగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు 5సంవత్సరాల 9నెలల కాలం పాటు విచారణ కొనసాగగా, పోలీస్ శాఖ సమర్పించిన చార్జిషీట్ నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతో పాటు సాక్షులను న్యాయస్థానం విచారించి తుది తీర్పును ఈరోజు రిజర్వు చేసింది. ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బీహార్‌కు చెందిన సుభాష్‌శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎం.ఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీరావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుల పాత్రపై సాక్ష్యాధారాలను పరిగణించి శిక్ష ఖరారు చేస్తూ న్యాయస్థానం వెల్లడించింది. సుభాష్‌శర్మ (ఏ-2), అస్గర్‌అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నా విషయం తెలిసిందే.

## పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

(మొదటి పేజీ తరువాయి)



ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు. దీంతో రిజర్వ్‌డ్ కేటగిరీలో సీట్లు తగ్గిపోతున్నాయని, ఈ నిబంధనను మార్చాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన ధర్మాసనం ఇందులో విభిన్న సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, ఎవరైనా బాధితులు వ్యక్తిగతంగా కోరితే కోర్టు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎడ్‌సెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 1వ తేదీన రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్ సెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో సెట్ ఛైర్మన్, కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు స్వీకరిస్తారు. రూ 250 అపరాధ రుసుంతో మే 20 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో ఏం నడుస్తలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్‌ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు. త్వరలో తెలంగాణాలో పది ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. తమకు ఈ మేరకు సమాచారం ఉందన్నారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్ని కలకు దూరంగా ఉన్నామన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాలో ఆర్‌ఆర్‌టాక్స్ నడుస్తోందన్న మోడీ ఎందుకు విచారణ చేయలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిమీద మోడీకి ఎందుకు అంత ప్రేమ అని నిలదీశారు. కిషన్ రెడ్డి నిస్సహాయుడన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై తమ పార్టీ పునరాలోచనలో పడిందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగిసిన ఎంఎల్‌సి నామినేషన్ల పర్వం

- నేడు నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహరణకు గడువు
- ఆ తర్వాత అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించనున్న ఇసి



**హైదరాబాద్,మార్చి 10(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు అభ్యర్థులు అద్దంకి దయాకర్,శంకర్ నాయక్, విజయశాంతి, సిపిఐ తరపున నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ వేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంఎల్‌ఎలు, సిపిఐ నేతలు హాజరయ్యారు. బిఆర్‌ఎస్ పార్టీ తరపున దాసోజు శ్రవణ్‌కుమార్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్, ఇతర నాయకులు పాల్గొన్నారు.సోమవారం(మార్చి 10)తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌తో పాటు సిపిఐ పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో సోమవారం ఆయా పార్టీల ఎంఎల్‌సి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. రాష్ట్రంలో ఐదు ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల 20న ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 29తో ఎంఎల్ఎ కోటాలోని 5 ఎంఎల్‌సి స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. కాగా, ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎంఎల్ఎల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎంఎల్ఎ సంతకం లేకుండా నామినేషన్ వేశారు. మంగళవారం(మార్చి 11) అధికారులు నామినేషన్లను పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అభ్యర్థులు అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

మంగళవారం, 11 మార్చి 2025





# అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కుప్పిశెట్టి దినేష్ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ నేత అద్దంకి దయాకర్ నామినేషన్ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెసీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నామినేషన్ వేస్తున్న క్రమంలో అద్దంకి దయాకర్ నగరంలోని గన్ పార్క్ వద్దగల అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయ కులు అద్దంకి దయాకర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కంగ్టి గ్రామానికి రానున్నా కేదార్నాథ్ స్వామి ప్రధాన పూజారి శ్రీ శివలింగ స్వామి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 10:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో మంగళవారం రోజున విచ్చేయుచున్నా ఉత్తరాఖండ్ లోని కేదార్నాథ్ స్వామి ఆలయ ప్రధాన పూజారి శ్రీ శివలింగ స్వామి గారు కంగ్టి గ్రామాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా శ్రీ బసవ మల్లన్న గుడిలో ఆలయ పూజారి శ్రీకాంత్ స్వామి గారి ఆధ్వర్యంలో శ్రీ మల్లన్న స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించ బడుతుంది. అలాగే ఈ పవిత్ర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదం పొందగలరని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

# సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల సమీపంలో అనాధ ఆశ్రమం లోని చిన్నపిల్లలకు, సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరఫున అరటి పళ్ళు, కమలాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలు బలంగా ఆరోగ్యంగా ఉండాలని బాగా చదువుకొని మంచి అభివృద్ధిలోకి రావాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నానని తెలియజేశారు. సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. నగరం తో పాటు వివిధ నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపరిచి పేద విద్యార్థులతో పాటు వృద్ధులను, వితంతు వు వులను, అనాధలను, అభాగ్యులను ఆదుకొని వారికి పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు స్పష్టం చేశారు. సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ, ట్రస్ట్ ఇన్చార్జిలు అరవింద్, దేశెట్టి రమ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు బాసటగా నిలుస్తున్న చలివేంద్రం

● కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు ● చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన తహసిల్దార్ సిహెచ్.సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్ కు అభినందనలు తెలుపుతున్న మండల ప్రజలు










**తెలుగు వెలుగు,కామేపల్లి :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కామేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినచలివేంద్రం ప్రజలకు బాసటగా నిలుస్తుంది.కామేపల్లి పంచాయతీ కార్యదర్శి నరసింహారావు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను కామేపల్లి తహసీల్దార్ సిహెచ్.సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,ఈజీఎస్ ఏపీవో శ్రీరాణి గత నెలలో లాంఛనంగా ప్రారంభించారు.నాటి నుండి నేటి వరకు చలివేంద్రం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వేసవిలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలంలో ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజలకు,ఉద్యోగులకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడటం పట్ల కామేపల్లి మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కామేపల్లి తహసీల్దార్ సిహెచ్.సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,ఈజీఎస్ ఏపీఓ శ్రీరాణి,పంచాయతి కార్యదర్శి నరసింహారావు సేవలు స్ఫూర్తిదాయకమని,వారి కృషి పట్ల కామేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం విశేషం.

# వైభవంగా పండితాపురంలో రామలింగేశ్వర స్వామి జాతర

● ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకున్న పండితాపురం

● వేడుకలను తన్మయంతో తిలకించిన భక్తులు

● వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి







**తెలుగు వెలుగు,కామేపల్లి :** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి(పండితాపురం) గ్రామంలో శ్రీ పార్వతీ సమేతరామలింగేశ్వర స్వామి జాతరకుసోమవారం భక్తులు పోటెత్తారు.వేద పండితులు తమ మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారి ఊరేగింపు (గ్రామోత్సవం)ను అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భారీగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీసీనియర్ నేత పిపూరి మహేంద్ర కుమార్,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీలురాంరెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,దొడ్డ వేణు, కొమ్మినేని శ్రీనివాసరావు,చల్లా మల్లయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు,భానోత్ నరసింహ నాయక్,మేకపోతుల మహేష్ గౌడ్,ధరావత్ అనురాధ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం.

# నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి

● హాజరైన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

● శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 10:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నేడు పూర్తి కానుంది. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల కోసం నామినేషన్లు దాఖలు చేయగా.. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి ఒక అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఇందులో మెదక్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నుండి విజయశాంతి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసారు.ఇక ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మేడిపల్లి సత్యం శ్రీహరి. నరేందర్ రెడ్డి అలాగే ఈ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు పలికింది

# ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న బండి





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, బండి రమేష్ నియోజకవర్గ పరిధిలోని , ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో హస్మత్ పెట్ లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికి గాను ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో రమేష్ మాట్లాడారు.కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా సూచించారు.మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిటీహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని సూచించారు. వద్దెర వద్దెర బస్తీస్మశాన వాటికలో కనీస అవసరాలు అయిన బోర్, స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి సూచించారు. అనంతర అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న 2వేల గజాల స్థలం నో కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతుంది. ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానికులు కోరడం జరిగింది .ఆయా సమస్యల పరిష్కారం కోసం రమేష్, సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, లక్ష్మయ్య, అంజద్, విజయలక్ష్మి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన పరితోష్ పంకజ్ ఐపియస్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈయన 2020 బ్యాచ్ కు చెందిన ఐపియస్. స్వస్థలం ఆరా పట్టణం, బోజ్పూర్ జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం అదనపు.ఎస్పీ గా, భద్రాద్రి కొత్తగూడెం ఓ.యస్.డి గా భాద్యతలు నిర్వర్తించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గారు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్యూటీ పరంగా లేదా పర్సనల్ గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సివిల్ తగాదాలలో తల దూర్చకూడదని, చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. శాంతి భద్రతల రక్షణలో 24X7 జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో క్రిమినల్, యం.ఓ నేరస్థుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, ఎ.ఓ ఇ. కళ్యాణి, డియస్పీ లు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్-ఇన్స్పెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 57 దరఖాస్తులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో ప్రజల సమస్యల పరిషారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నరాచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 ,సర్వే ల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్ ఫెడ్ 01, పంచాయతీ %d% పి టి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్యేక అవసరాల పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పనకు కృషి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ప్రత్యేక అవసరాల పిల్లలకు విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్యా సహాయ ఉపకరణాలు. ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకార వేతనాల మంజూరు. 102 మంది ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉపకారణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్. ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లలతో పాటు విద్యను అభ్యసించేలా అనేక రకాల కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణం, సంజీవ్ నగర్ కాలనీ లోని భవిత సెంటర్ లో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష పథకం, అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి అన్ని రకాల సౌకర్యాలు ప్రత్యేక విద్య ఫిజియోథెరపీ ఇంటి వద్దనే విద్య సహాయ ఉపకారణాలు ప్రత్యేక ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలోని అన్ని మండలాలలో దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సేవలు సమగ్ర శిక్ష పతకం విద్యాశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలలోని మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రతి వారం ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లలు సాధారణ పిల్లల వలె చదువుకునేలా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలకు చెందిన గుర్తించిన 102 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ రకాల కు చెందిన 214 సహాయ ఉపకారణాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సహా అందించిన సహాయ ఉపకరణాలలో వీల్ చైర్లు ,ట్రై సైకిల్లు, చెవిటి మిషన్ , రోలాటర్ ,టి ఎల్ ఎం కిట్లు మొదలైనవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్, కనీస స్థాయి సామర్థ్యాలు పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశం, మండల విద్యాధికారి విద్యాసాగర్, వివిధ మండలాల సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు ,ఉపకరణాలు పొందిన విద్యార్థులు విద్యార్థులు ,తల్లిదండ్రులు అర్హత పొందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొన్నారు.

## సప్తగిరి కాలనీ లోని శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం...

**- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో గల శ్రీ కార్యసిద్ధి గణపతి, శ్రీ సుబ్రమణ్య స్వామి, జంటనాగ, నవగ్రహ సహిత శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయములో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లం మహేష్, ప్రవీణ్ యాదవ్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రాయితీ పై ప్రతి ఒక్క దరఖాస్తుదారు కు సమాచారం ఇవ్వాలి. అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్ కు ఆమోదించాలి.మార్చు 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఆర్డీవోలు,ఎంపీడీవోలు ,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, లేఅవుట్ డెవలపర్ లతో ఎల్ఆర్ఎస్ విధానంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తే 25% వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఇప్పటివరకు ఎల్లారస్ కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలన జరిపి వార్డుల వారీగా, గ్రామాల వారీగా విభజించాలన్నారు. వచ్చిన దరఖాస్తులు వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే వచ్చే రాయితీ వివరించాలన్నారు. జీవో నెంబర్ 131 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు ,లేఔట్ల లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్లారస్ విధానంపై అవగాహన కల్పించి 31 లోగా డబ్బులు చెల్లించలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. దరఖాస్తుదారుడు సమర్పించిన అన్ని వివరాలు సరిగా ఉంటే వెంటనే సంబంధిత దరఖాస్తుదారకు సమాచారం అందించి ఎల్లారీస్ డబ్బులు కట్టించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. దరఖాసుదారుడు తన డాక్యుమెంట్లో LRS కోసం ఎంత దరఖాస్తు చేసుకున్నాడు, క్షేత్రస్థాయిలో ఎంత అందుబాటులో ఉంది అన్న వివరాలు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నిర్ధారించుకోవాలన్నారు .క్షేత్ర స్థాయిలో ఉన్న స్థలం డాక్యుమెంట్ లో ఉన్న స్థలం సరిపోలిస్తే వెంటనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించడానికి అనుమతి ఇవ్వాలని డబ్బులు చెల్లించి తమ స్థలాలను క్రమబద్ధీకరించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో వార్డు అధికారులు , ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తో ఒక బృందంగా ఏర్పడి పరిశీలన జరపాలని అన్నారు. మార్చి 31 లోగా ఎల్ ఆర్ఎస్ డబ్బులు పూర్తిగా చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుందన్నారు. ఈరాయితీని సద్వినియోగం చేసుకొని ఇలా దరఖాస్తుదారులందరూ ప్రయోజనం పొందేలా అధికారులు వారికి దరఖాస్తారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ,ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నీ క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించిన వారు ఎంతమంది అన్న వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అధికారుల క్షేత్రస్థాయి పర్యటనలు ఏవైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారులకు సలహాలు సూచనలు పాటించి పరిష్కరించాలని అధికారులు సూచించారు. ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుదారులకు హెల్ప్ డేస్క్,యీాపర్పాటు చేయాలన్నరు.మున్సిపల్ కమిషనర్లు తాసిల్దార్ లు ఆర్డీవోలు , ఎంపీడీవోను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు గ్రామాలలో మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో తనిఖీ చేసి అర్హులందరికీ ఎల్లారీస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్ డెవలపర్లు అనుమతులేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి ఎల్లారస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్లు లేఔట్లలో స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జెడ్ పి సి ఇ ఓ జానకి రెడ్డి, జిల్లా రిజిష్టర్ సుబ్బలక్ష్మి, డి పి ఓ సాయి బాబా, ఆర్ డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు ,లేఅవుట్ డెవలపర్ తదితరులు పాల్గొన్నారు.

## 12న పార్టీ జెండా ఆవిష్కరణ : ఎమ్మెల్యే సత్తి

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఈనెల 12న వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించానున్నామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటలో వైయస్సార్ సిపిని ప్రకటించడం జరిగిందని, దీంతో 13 ఏళ్ళు పూర్తి చేసుకుని 14 వ ఏడాదిలో అడుగు పెట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి తెలిపారు. ఆరోజు ఉదయం 8:30 గంటలకు నియోజకవర్గ కేంద్రం అనపర్తి కెనాల్ రోడ్ లో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పార్టీ సీనులకు పిలుపునిచ్చారు.



## జనగామ, కొమురవెల్లిలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సభలు





**చేర్యాల (తెలుగు-వెలుగు ప్రతినిధి):** ఈరోజు భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో స్వతంత్ర భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త మరియు కవయిత్రి ఆడపిల్లల ఉన్నత చదువుల కొరకు నిరంతరం పాటుపడిన చైతన్య మూర్తి శ్రీమతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఆమె సేవలను స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీ గౌరవనీయులు సౌడ రమేష్ గారు,రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్ పజ్జూరి లక్ష్మీనారాయణ గారు , రాష్ట్ర పార్టీ నాయకులు దేవరాయి ఎల్లయ్య గారు, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు గుజ్జులా నారాయణ గారు,ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గోధుమల అశోక్ గారు, కొమురవెల్లి మండల అధ్యక్షులు బుర్గోజు నాగరాజు గారు, చిల్పూర్ మండల అధ్యక్షులు గంటే ఉపేందర్ యాదవ్ ,జిల్లా నాయకులు నవీన్ రెడ్డి గారు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్ ,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ గారు ,బీజేవైఎం రాష్ట్ర నాయకులు నవీన్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు. మరియు జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండలం లో దండ్యాల లక్ష్మారెడ్డి ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, నవీన్, బాబు, కర్ణాకర్, రాజు, బాలచందర్, ప్రకాష్ తదితరులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నాగూర్ కె ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి మార్చి 10:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని నాగూర్ కె ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి మిత్రులకు విద్యా బోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ తమ యొక్క అనుభవాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల గురించి మంచి భవిష్యత్తు కోసం ఏ విధంగా తపన పడతారో ఈరోజు తాము అర్థం చేసుకున్నామని భవిష్యత్తులో తాము కూడా బాగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉంటామని చెప్పారు. హెచ్ఎం గా గణేష్ , ఉపాధ్యాయులుగా మనోహర్,అనిల్, దర్శన్, గణేష్, సంజన, సోను బాయి,అశ్విని,



నందిని, కరుణ అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మహానంద మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు ప్రాథమిక స్థాయి నుండి ఏర్పడతాయని ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ , ఉపాధ్యాయులు ప్రశాంత్, కిషోర్, విజయ్, ప్రభాకర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.వారితో పాటు పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావేంజర్ తదితరులు పాల్గొన్నారు



తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం, 11 మార్చి 2025





# చెత్తతో విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే ఉద్యమిస్తాం: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** జిల్లాల్లోని మున్సిపాలిటీలు, గ్రామాల నుండి టన్నులకొద్దీ వచ్చే చెత్తతో అనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం రెండు నెలలుగా ప్రయత్నం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. సోమవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని కాపవరం,బలభద్రపురం గ్రామాల్లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సంబంధించి స్వయంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ స్థలాల పరిశీలనకు రావడం ఎమ్మెల్యేకు తెలియదు అనడం పచ్చి అబద్ధమని అన్నారు. గ్రాసిమ్ పరిశ్రమ కారణంగా ప్రజల క్యాన్సర్ బారిన పడుతున్నారంటూ చెబుతున్న ఎమ్మెల్యే ఆ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అని మరచిపోయి వైసీపీ ప్రభుత్వంలో వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి అనడం జరిగింది. దీనికి ప్రధాన సాక్ష్యం 5-2-2019 న విడుదలైన జివో నెం:27 అని సత్తి వివరించారు. తన నియోజకవర్గ పరిధిలోని కాపవరం,బలభద్రపురం గ్రామాల పరిధిలో చెత్త నుండి విద్యుత్ తీసే ప్లాంట్ ఏర్పాటుకు స్థానిక తహసీల్దార్, ఆర్డిఓ పంచాయతీ పాలకవర్గాల తీర్మానం కోరడం ఎమ్మెల్యే కు తెలియకుండానే జరిగిందా అని అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరంగా వ్యతిరేకించడమే కాక ప్రజల పక్షాన ఉద్యమించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో బిక్కవోలు మండల వైసిపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ (కాపవరం), ఎంపీపీ మేడపాటి ఆనందరెడ్డి, మారెళ్ళ భీష్ముడు, మాజీ ఎంపిటిసి ఎన్ శ్రీనివాసరావు, కొవ్వూరి వెంకటరామారెడ్డి, సబ్బెళ్ళ వీర్రాఘవ రెడ్డి, గుబ్బల లాజర్ బాబు తదితరులు ఉన్నారు.

# పి-4 సర్వేతో పథకాలకు నో ఎఫెక్ట్



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచే విధంగా ప్రోత్సహించడం పి-4 సర్వే ( పబ్లిక్, ప్రయివేట్, పీపుల్ పార్టనర్ షిప్ ) విధానమని మండల విస్తరణ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి- 4 సర్వే వేంద్రలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోఆర్డి ఎంఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు పి-4 సర్వే దోహదం చేస్తుందని చెప్పారు. ఈ సర్వే ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న వాటిపై ఎటువంటి ప్రభావం ఉండదని కలెక్టర్ తెలిపారని చెప్పారు. కాబట్టి ప్రజలంతా నిరభ్యంతరంగా వివరాలు సచివాలయ సిబ్బందికి అందించి ఓటిపి చెప్పాలని ఆయన కోరారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈ ఎండి మొహిద్దిన్, వెల్ఫేర్ అసిస్టెంట్ డి కృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ బి ప్రదీప్, మహిళా పోలీస్ జి లావణ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎయిర్ పోర్ట్ సాధ్యం కాదు: కేంద్రం

**పెద్దపల్లి :** తెలంగాణ రాష్టం పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ గడ్డం వంశీ చేసిన ప్రతిపాదనలపై కేంద్రం స్పందించింది. ఇక్కడ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు సాధ్యం కాదు. చుట్టూ కొండలు, ఎయిర్స్ స్పెయ్ ఐఏఎఫ్ ఆంక్షలు ఉన్నాయి. ఇక్కడ గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఒక వేళ ప్రభుత్వం నుంచి వస్తే పరిశీలిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపీ కి రిప్లై ఇచ్చారు.




# ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్‌కి సంగారెడ్డి జిల్లా పోలీసు అధికారుల, సిబ్బంది తరుపున ప్రేమ పూర్వక వీడ్కోలు...











**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఈ సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు విధాయి పరేడ్ నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించిన ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపిఎస్ గారు జిల్లాలో మెరుగైన సేవలను అందించడంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్పీగా నా మొదటి పోస్టింగ్ సంగారెడ్డి జిల్లా అని, సంగారెడ్డి జిల్లాతో నాకున్న అనుబంధం ఎప్పటికీ మరచిపోలేను అన్నారు. అధికారులను, సిబ్బందిని ఎవరినైనా మందలించిన అది డ్యూటిలో భాగమేనని అన్నారు. క్యాంప్ కార్యాలయం సిబ్బంది నన్ను అమ్మలా చూసుకున్నారని గుర్తు చేశారు.అనంతరం పుష్ప గుచ్ఛములతో అలంకరించిన పోలీసు వాహనంలో ఎస్పీ మరియు వారి కుటుంబ సభ్యులను పరేడ్ గ్రౌండ్ నుండి కార్యాలయ ఆవరణ వరకు తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేటలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు....




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిత్రపటానికి బీసీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.భారత దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలుకి కూకట్ పల్లి మూసాపేట్ లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, సంతోష్, అవినాష్, టింకు పైల్వాన్, శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అనగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునరఅంకితం కావాలని ఆకాంక్షిస్తూ, భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు, స్త్రీ సాధికారత కోసం విశేషంగా కృషి చేసిన సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.

# పండితాపురంలో ఫతే అహ్మద్‌కు ఘనసత్కారం

- **శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర వేడుకల్లో యస్ కె.ఫతే అహ్మద్‌ను ఘనంగా సత్కరించి అభినందించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**తెలుగు వెలుగు,కామేపల్లి :** జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతయస్ కె.ఫతే అహ్మద్ ను సోమవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర వేడుకలను తిలకించేందుకు వచ్చిన ఫతే అహ్మద్ ను డిసిసిబి డైరెక్టర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫతే అహ్మద్ కు ఈ సత్కారం లభించింది. పండితాపురంలో ఈనెల 8 నుండి 11 వరకు ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించ్చేందుకు హాజరైన ఫతే అహ్మద్ ను ఆలయ కమిటీ సభ్యులు,పండితాపురం, కొండాయిగూడెం గ్రామస్తులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు భానోత్ నరసింహ నాయక్,జక్కంపూడి వెంకటేశ్వర్లు,శీలం పుల్లయ్య, బండి ఉపేందర్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందించడం విశేషం.



# వీర మహిళలను సత్కరించిన జనసేన నాయకుడు ప్రేమకుమార్....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగ కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక, ప్రత్యేక అతిధులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి ,సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రిక విచ్చేసి వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ , మహేందర్ రెడ్డి ఇరువురు యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వీర మహిళలందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ప్రశ్నించాలని ప్రజలకుఎల్లవేళలు అండగా నిలవాలని సూచించారు. ఆధునిక యుగంలో మహిళలు పురుషునిపై ఆధారపడే అవసరం లేకుండ ముందుకు సాగుతున్నారని ప్రతి అంశంలోను ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని పిల్లలను పెంచడంలోను కుటుంబం నిర్మించడంలో ను, పెద్దల బాగోగులు చూసుకోవడంలోను పాత్ర పోషిస్తున్నారని, మహిళా శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా ఆ ప్రదేశము భోగభాగ్యాలతో వర్ధిల్లుతుందని చెప్పారు. మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయరంగాలతో పాటు అన్ని రంగాలలో తగిన అవకాశాలు ఇవ్వాలని మహిళా దినోత్సవ సందర్భంగా భారతదేశ మరియు రాష్ట్రల ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్ , స్వప్న , శిరీష , గాలి అనిత , వెంకట లక్ష్మి , మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# జగద్గిరిగుట్ట సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భగీరథ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అస్కని మారుతి సగర, తెలంగాణ రాష్ట్ర సగర సంగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర కోశాధికారి సూర జయము సగర ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అంటే విద్య తప్పనిసరి అని నేను మహిళలు విద్య వ్యాప్తికి కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని అలాగే మన సగర మహిళలు కూడా మున్ముందు మంచి కార్యక్రమాలు తీసుకుని సమాజంలో సగర మహిళలుగా మనకంటూ ఒక గుర్తింపు పొందాలని సూచించారు. జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షురాలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సగర సంఘం అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి కోశాధికారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షురాలు గౌని కుసుమ సగర, ప్రధాన కార్యదర్శి ఆర్ డి శాంత సగర, కోశాధికారి చిలుక జ్యోతి సగర,జగద్గిరిగుట్ట స్టీరింగ్ కమిటీ సభ్యులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదాద్రి నిర్మాణ సత్రం అధ్యక్షులు కేపీ రాములు సగర జగద్గిరిగుట్ట సగర సంఘం అధ్యక్షులు ఎన్ రామకృష్ణ సగర , జగద్గిరిగుట్ట స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ ఎం రాములు సగర, గౌని సత్యనారాయణ సగర, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్ (కన్మనూరు) ఆర్ కె. దయాసాగర్, డి గోపాల్ సగర, గౌరవ సలహాదారులు డి శ్రీరాములు సగర, ఆస్కానీ కొండయ్య సగర, కే వెంకటేష్ సగర, జగద్గిరిగుట్ట సగర మహిళ కమిటీ కార్యవర్గ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారమే కాదు సమాజసేవనే ముఖ్యం అనుకున్న మహోన్నతమైన వ్యక్తి ఎన్ సి డి చైర్మన్ శ్రీనివాసరావు,,



**తెలుగు వెలుగు మార్చి 10:** ఎన్ సి డి గ్రూప్ చైర్మన్ శ్రీనివాస రావు వెలువోలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అమోఘం, శంకరపల్లి మండలంలోని మోకిలా లో ఎన్ సి డి కడుతున్న రాయల్ పెవిలియన్ ను ప్రపంచస్థాయి అత్యదునిక సౌకర్యాలతో నిర్మానిస్తూ హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఎంతో పేరుగాంచారు, మోకిలలో చేపడుతున్న రాయల్ ఫెవిలియన్ ప్రాజెక్టు ఇప్పటివరకు హైదరాబాద్ శివారు ఎక్కడ కూడా ఉండకపోవచ్చు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును ఇప్పటికే హార్ట్ కేకుల గా అమ్ముడు పోతున్నాయి, ఈ ప్రాజెక్టు ఇప్పటికే 90 శాతం పూర్తి కావడంతో అందరి చూపు ఈ ప్రాజెక్టు పడింది కానీ ఎన్సిడి ఎండి శ్రీనివాసరావు మాత్రం సామాజిక కార్యక్రమాలలో ముందుంటారు, మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్ ప్లాజా లో హైదరాబాద్ సిటీ పోలీస్, సెక్యూరిటీ సర్వీస్ హైదరాబాద్ నగర కమిషనర్ సివి ఆనంద్ ఆధ్వర్యంలో చేపట్టిన 5 కె రాన్ 2 కె రాన్ నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ చైర్మన్ శ్రీనివాసరావు వెలువోలు స్పాన్సర్ చేశారు, ఎన్ సి డి అధినేత శ్రీనివాసరావు చేపడుతున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అభినందించి రాష్ట్ర మంత్రి సీతక్క హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అభినందించి మెమంటో ను ప్రదానం చేశారు, ఆయన చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు ఎన్నో అవార్డులు వచ్చిన ఒదిగి ఉండే తత్వమే ఆయన ప్రశంసలు అందుకుంటున్నారు, శంకర్ పల్లి మండలంలో ఎన్సిడి శ్రీనివాసరావు అంటే అన్న ఏ ప్రాజెక్టు చేపట్టిన విజయవంతం చేస్తారని తెలిసి ఆయనతో కలిసి తమ భూములను డెవలప్ చేసుకోవడానికి చాలామంది ఎదురు చూస్తున్నారు, ఇప్పుడు తుది దశలో ఉన్న మొకిలా రాయల్ ఫెవిలియన్ మొకిల తోపాటు హైదరాబాద్ శివారు ప్రాంతానికి కొత్త గుర్తింపు తేవడం కాయం

# రాందేవ్ రావు అస్పత్రిలో జర్నలిస్టులకు మెగా వైద్య శిబిరం



**కూకట్ పల్లి మార్చి 10(తెలుగు – వెలుగు):** రాందేవ్ రావు ఆసుపత్రిలో విలేకరులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పిఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, జనసేన కూకట్ పల్లి ఇంచార్జి ప్రేమాకుమార్ లు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉరుకులు పరుగులతో ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వైద్య పరీక్షలు చేయించడం అభినందనీయమని అన్నారు. రాందేవ్ రావు అస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జర్నలిస్టులు సమాజ భద్రత కోసమే పనిచేస్తే విలేకరుల ఆరోగ్యాల కోసమే రాందేవ్ రావు అస్పత్రి విలేకరుల కోసం పాటుపడుతుందన్నారు. క్యాంపు లో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డైబెటిక్ నీరోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ఎముకల సాంద్రత, కళ్ల, డెంటల్ పరీక్షలు చేశారు. కూకట్ పల్లి లోని రాందేవ్ రావు ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 300 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వివిధ విభాగలకు చెందిన వైద్య నిపుణులు పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. ఈ క్యాంపు లో విక్రందేవ్ రావు , మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు పర్యవేక్షణ చేశారు. శిభిరాన్ని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపు ని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గల ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సార్ఐటీలో రక్తదాన శిబిరం



**ప్రొద్దుటూరు మార్చి 10(తెలుగు – వెలుగు):** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామర్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి (హెచ్.ఓ.డి హెచ్%డ%ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలో ఓబుళరెడ్డిచే నిర్వహించబడుతున్న సురక్ష బ్లడ్ బ్యాంకు వారు రక్తదాన శిబిరం నిర్వహించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేసినట్లే అని అన్నారు. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ బి.టెక్ మరియు ఎం.బి.ఏ విద్యార్థిని విద్యార్థులు 110 మంది రక్తదానం చేసినట్టు తెలుపుతూ అన్ని దానాల కన్నా అన్నదానం, రక్తదానం గొప్పవని అన్నదానాము కడుపు నింపితే రక్తదానం ప్రాణాలు నిలపెడుతుందని అన్నారు. డాక్టర్ అన్వర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఆరోగ్యవంతురాలైన వారు పురుషులైతే మూడు నెలలకొకసారి స్త్రీలైతే నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు రక్తదానం చేసిన అభినందించారు.

## కారుణ్య నియామక పత్రం అందించిన ఛైర్మన్ ఖాజా



**ప్రొద్దుటూరు మార్చి 10(తెలుగు – వెలుగు):** స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ భీమునపల్లి లక్ష్మీదేవి ఒక మహిళకు కారుణ్య నియామక పత్రం అందించారు. వివరాల్లోకెళితే... మున్సిపాలిటీ పరిధిలో మొడంపల్లి మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నందు అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎంప్లాయ్ పి హమీద్ భాషా మరణించిన కారణంగా వారి యొక్క ఉద్యోగాన్ని కారుణ్య నియామకం ద్వారా వారి షేక్ ఆస్మా సిద్ధికకి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ నందు పర్మనెంట్ అటెండర్ పోస్టును కేటాయించి దానికి సంబంధించిన ఆర్డర్ కాపీని మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మీదేవి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా పాల్గొన్నారు.

# ఇంటింటా గ్యాస్ పైప్ లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలి

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మార్చి 10(తెలుగు – వెలుగు):** ఇంటింటా గ్యాస్ పైప్ లైన్ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో AG&P కంపెనీ వారు చేయుచున్న ఇంటింటా గ్యాస్ పైప్ లైన్ పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటా గ్యాస్ పైప్ లైన్ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలపగా, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఈఈ షాకిర్ హుస్సేని, కంపెనీ మేనేజర్, కంపెనీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు




# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ప్రొద్దుటూరు మార్చి 10(తెలుగు – వెలుగు):** ఈ నెల 12వ తేదీన వై యస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో జరగబోయే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో ఈ విషయమై ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూజగన్ మోహన్ రెడ్డి విద్యార్థులను ప్రేమించి విద్యకు పెద్ద పీట వేశారని, నాడు ౹ నేడు మనబడి, అమ్మఒడి, ఫీజు రీఎంబర్స్మెంట్, ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఈ వంటి వినూత్న ఒరవడి సృష్టించారని వివరించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యార్థులను ద్వేషంచడం ఏమిటని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని, వారికి బాసటగా నిలుస్తూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రేపు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయానికి ర్యాలీగా బయల్దేరి వినతిపత్రం అందచేస్తామని అందుకు ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు, నిరుద్యోగులు పాల్గొనబోతున్నారని వివరించారు. అధిక సంఖ్యలో వైస్సార్సీపీ విద్యార్థులు, నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం

**● డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ యం.గౌతమ్**



**రాయచోటి బ్యూరో మార్చి 10(తెలుగు – వెలుగు):** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు అద్భుతం అని ప్రతి ఒక్కరూ కష్టపడి సేవా కార్యక్రమంలో భాగంగా సేవ చేయడం అలవాటు చేసుకున్నారని ఈ సమావేశం మరువరానిదని ఈ సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ పి ఎం జె ఎఫ్ లయన్ యం.గౌతమ్ పాల్గొన్నారు లైన్స్ క్లబ్ ఆఫ్ టౌన్ రాయచోటి ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం హై స్కూలు నందు పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్ పంపిణీ కార్యక్రమం, మదనపల్లె రోడ్డు లోని పరి గ్రానైట్స్ నందు చలివేంద్రం, కంసల వీధి హరి పాపులర్ షూ కంపెనీ నందు చలివేంద్రము మరియు శ్రీ పద్మావతి షుగర్, బీ.పీ, థైరాయిడ్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచితముగా షుగర్,బీ.పీ పరీక్షలు చేయించడం జరిగిందని లైన్ అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారుఅనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న పి ఎం జె ఎఫ్ లయన్ యం.గౌతమ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ క్లబ్ కు అధికార పర్యటన సందర్భంగా విచ్చేసినందుకు నా చేతుల మీదుగా పలు సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని,ఆయన ప్రశంసలతో కొనియాడారు.అనంతరం దాతలు లయన్ పి.యస్.హరినాథ్ రెడ్డి,లయన్ రామ్ పరమేష్ నిశాద్,లయన్ శివారెడ్డి,లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు గార్లు మాట్లాడుతూ మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు హాస్పిటల్లో ఉచితంగా బీపీ షుగర్ టెస్ట్ లు చేపించినాము, అలాగే పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసి అనంతరం ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో జి.యం.టి కో –ఆర్డినేటర్ లయన్ పి.యస్.హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ),కార్యదర్శి షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ జి.కిషోర్ కుమార్ రెడ్డి,లయన్ అశోక్ రెడ్డి,లయన్ వి.నారాయణ రెడ్డి,లయన్ యస్.రామాంజనేయ రెడ్డి,లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు,లయన్ డా.శ్యాంసుందర్ రెడ్డి,లయన్ డా.మహేశ్వర్ రాజు,లయన్ జి.రామ్మోహన్ రెడ్డి,లయన్ శ్రీనివాసులు(భూపతి),లయన్ ప్రకాష్ రెడ్డి,లయన్ నాగముని రెడ్డి,లయన్ జ్ఞానతేజ,లయన్ రాధా కృష్ణ,లయన్ రత్నమాచారి,లయన్ రాంపరమేశ్, తదితరులు పాల్గొన్నారు హరి పాపులర్ సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పేద వర్గాల పట్ల మమకారం ఉన్న నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**● యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్**



**తిరుపతి మార్చి 10(తెలుగు – వెలుగు):** సబ్సిడీ ల కోసం లోన్లు ఇవ్వడము కాకుండా కుటుంబాల ఆర్థిక పరిస్థితులు మెరుగు పరిచే విధంగా లోన్లు మంజూరు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించడం, పేద వర్గాల అభివృద్ధికి శుభసూచకమని యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ పేర్కొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షరాలు మహేశ్వరి యాదవ్ అధ్యక్షతన తనకు జరిగిన సత్కార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తనను ఆదరించిన ముఖ్యమంత్రి ఆశయ సాధన కోసం పనిచేస్తూ, తాను జన్మించిన యాదవ జాతికి సేవ చేసే అవకాశం కల్పించినందుకు జాతి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జి నరసింహ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి 8700 కోట్లు, బి. సి . ఆదరణ స్కీం కు 1000 కోట్లు బడ్జెట్ లో కేటాయించిందన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తో తన కుటుంబానికి 50 సంవత్సరాలు పైగా అనుబంధం కలిగి ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశించిన మేరకు రాష్ట్రవ్యాప్తంగా యాదవ సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి తగు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సోం ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలకు పొలిటికల్ రిజర్వేషన్లు రావాలని, అందుకు ముందుగానే గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదన చేశారని ఆ ప్రతిపాదనలు కార్య రూపం దాల్చి విధంగా బీసీలకు పెద్దన్న పాత్రలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకుంటున్న నరసింహ యాదవ్ తిరిగి ముఖ్యమంత్రి కి ప్రతిపాదించాలన్నారు. ఈ ప్రతిపాదనలు కేంద్ర స్థాయిలో విజయవంతం అయితే అటు చంద్రబాబు ఇటు నరసింహ యాదవ్ కీర్తి ప్రతిష్టలు పొందుతారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వీర్ల శ్రీరామ్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షులు ఆవుల శేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీ దొడ్డాక ఆంజనేయ మూర్తి యాదవ్ జోనల్ అధ్యక్షులు శేష పాణి యాదవ్, పల్లా రాజేశ్వరరావు యాదవ్, సీఎంఆర్ మోహన్ రావు, శివ, కందుకూరు దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# కెరీర్ అండ్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్‌గా సుష్మితా రెడ్డి నియామకం

**కడప మార్చి 10(తెలుగు – వెలుగు):** సమగ్ర శిక్ష %–%ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులో అన్నమయ్య జిల్లాకు కెరీర్ అండ్ మానసిక ఆరోగ్య కౌన్సిలర్‌గా డాక్టర్ సుస్మితా రెడ్డి నియమింప పడ్డారు. డాక్టర్ సుష్మితా రెడ్డి కి విద్యార్థుల కెరీర్ అభివృద్ధి, మానసిక ఆరోగ్య పరిరక్షణలో విశేష అనుభవం ఉంది. ఆమె విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించడంతో పాటు, వారిలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మితా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సరైన కెరీర్ మార్గదర్శకత్వం, మానసిక ఆరోగ్య సలహాలు అందించడం ద్వారా వారి భవిష్యత్తును మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష ప్రాజెక్టు సమన్వయకర్తలు డాక్టర్ సుస్మితా రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం



**బొమ్మనహల్ మార్చి 10(తెలుగు - వెలుగు):** మండల పరిధిలోని,సింగేపల్లి గ్రామంలో ప్రభుత్వ,ఎంపియుపి, పాఠశాలలో,ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు,ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్,మాట్లాడుతూ విద్యార్థులు తినే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదన్నారు, అలాగే పాఠశాల టీచర్లు కూడా సపరేట్ గా వంట వండించుకొని తింటున్నారు అని వారు మండిపడ్డారు,అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తాం,అని చెప్పి నాణ్యత,లేని బియ్యని పంపిణీ చేస్తున్నారు,దీనివల్ల విద్యార్థులు తినే భోజనంలో నాణ్యతలేని కారణంగా విద్యార్థులు తినడానికి ఇష్టపడకుండా,నాసిరకం బియ్యంతో వండుతున్నారు,అని ప్రతి స్కూల్ యాజమాన్యం మాత్రం స్కూలులో ఎంతమంది ఉంటే అంతమందికి అటెండెన్స్ వేసి, బిల్స్ పెట్టుకొని కాసులను సొమ్ము చేసుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం,విద్యార్థులకు పేద, బడుగు బలహీన వర్గాలకు చదువు చెబుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీలు ఇస్తూ,నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నాసిరకం బియ్యంతో అన్నం పెట్టడం దుర్మార్గమని,ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాఠశాలలు,సంప్రదించి,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని విచారణ జరపించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి,లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు బాబా పకృద్దీన్,కార్యదర్శి మహీంద్రా, గంగరాజు,ఆనంద్,రాజు,శర్మస్, తదితరులు,పాల్గొన్నారు,

# స్త్రీ విద్య అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే




**కడప మార్చి 10(తెలుగు - వెలుగు):** సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమూర్తిని స్త్రీ అభ్యున్నతకై కృషి చేసిందని మహిళామృతులకు సావిత్రిబాయి పూలే ఆదర్శ మూర్తి అని మహిళలు హక్కుల కోసం పోరాడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ తెలిపారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కడపలో స్థానిక కోటిరెడ్డి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి3 1831 లో జన్మించి మార్చి10 1897లో పూణేలో మరణించింది అన్నారు .ఆమె భర్త గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో మహిళలకు మొదటి పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. మహారాష్ట్రలో జ్యోతిబాపూలేతో కలిసి భారత దేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమెకిలక పాత్ర పోషించిందన్నారు హక్కుల కోసం మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

# స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు

**తిరుపతి మార్చి 10(తెలుగు - వెలుగు):** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో జరిగే ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు (మార్చి 9వ నుండి 15 తేదీ వరకు) లో భాగంగా స్విమ్స్ ఎన్.ట్.ఆర్ సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మ్యారథాన్ నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా రామ్ తెలియజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా ఆర్.వి. కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్లకోమా అంటే నీటి కాసుల అని అర్థం. ఇది కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నాడిని దెబ్బతీనే కంటి వ్యాధి, దీని వల్ల దృష్టి కోల్పోవడం, శాశ్వత అంధత్వం వంటివి ఏర్పడుతాయని పేర్కొన్నారు. గ్లకోమా వచ్చిన వారికి కంటిలోని ఒత్తిడి పెరుగుతుందని, దృష్టిలోపం ఏర్పడుతుందని, అలాగే కంటి మూలంలోని పక్కకు మరియు బయట వస్తువులను గుర్తించడంలో ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి లక్షణాలు కలిగినవారు వైద్యులను సంప్రదించి లేజర్ చికిత్స ట్రాబెక్యూలెక్టమీ, మైక్రోఇ న్వాసివ్ గ్లాకోమా సర్జర్ ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చునని అలాగే 50సం ఉన్న ప్రతి ఒక్కరు గ్లకోమా పరీక్షలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు.ఈ ర్యాలి స్విమ్స్ ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు గ్లకోమాను అరికట్టండి కంటి చూపును కాపాడుకోండి. గ్లకోమా వలన మీ జీవితాన్ని చీకటి మయం చేసుకోకండి, మీ కంటి చూపును హరించకముందో గ్లకోమాను అరికట్టండి. ఈ సంవత్సరం థీమ్ అనే నినాదాలతో కోనసాగింది ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డా రామ్, ఆర్.ఎం.ఓ. డా కోటిరెడ్డి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా నాగరాజు, అప్తమాలజీ విభాగాధిపతి డా ప్రభంజన్ కుమార్, జిల్లా వైద్యధికారి డా బాలక్రిష్ణనాయక్, స్విమ్స్ వైద్యులు డా శ్రీహరి, డా సింధూర, డా విద్య, డా వినీత, డా సాయిశిల్ప మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రత,వడగాలుల సమయంలో

# తప్పక జాగ్రత్తలు పాటించాలి

● మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతా భార్గవి



**బొమ్మనహాల్ మార్చి 10(తెలుగు - వెలుగు):** ఎండతీవ్రత,వడగాలుల సమయంలో ప్రజలు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని,శ్రీధరఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,మెడికల్ ఆఫీసర్ గీతా భార్గవి, తెలియజేశారు, ప్రస్తుతము, గ్రామాలలో,ఎండతీవ్రత, వడగాలులు, వీస్తున్నాయన్నారు. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా వీటిని పాటించాలని వారు తెలిపారు.చేయవలసినవి:-1..తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట, వాంతులు,ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి.2..నెత్తిన టోపీ పెట్టుకోవాలి,లేదా రుమాలు కట్టుకోవాలి,తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలను ధరించాలి.3..ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరుగానీ,నిమ్మరసం గానీ, కొబ్బరినీరు గానీ తాగాలి,4..వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించవలెనన్నారు.5..ఉప్పు కలిపిన మజ్జిగ,గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిగిన నీటిని త్రాగవచ్చునని తెలిపారు.**చేయకూడనివి:-** 1..బాలింతలు,చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదు,2..మధ్యాహ్నం తర్వాత (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యకాలంలో) బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిని చేయరాదు.3..ఎండలో నుంచి వచ్చిన వెంటనే తేనే వంటి తీపి పదార్థములు తీసుకోకూడదు.4..సూర్యకిరణాలకు వడగాలికి గురికాకూడదు,ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు.5..శీతల పానీయములు మరియు ఐస్ వంటివి తీసుకుంటే అనారోగ్యానికి గురికాబడతారు. వాటిని తీసుకోరాదు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని గ్రామాల ప్రజలకు,మెడికల్ ఆఫీసర్ గీతా భార్గవి,సూచించారు

# నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు

● ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు



**కడప మార్చి 10(తెలుగు - వెలుగు):** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన ఆందోళన సందర్భంగా కడప జిల్లాలో అంగన్వాడి వర్కర్స్ ను లీడర్స్ ను హౌస్ అరెస్ట్ చేయడం , నిర్బంధించడం సరైనది కాదని సిఐటియు ఎఐటిసి జిల్లా కార్యదర్శిలు బి మనోహర్ నాగసుబ్బారెడ్డి ఆర్డీవో ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో తీవ్రంగా ఖండించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేయడానికి విజయవాడ అలంకార వద్ద ప్రభుత్వం పరిమిషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ జిల్లాలో అంగన్వాడి వర్కర్స్ ను పోలీసులు ద్వారా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు .అంతేకాకుండా అధికారులతో ఇబ్బంది పెట్టడం సరింది కాదని తెలిపారు. అధికారులు, ప్రభుత్వం 26 వేల జీతం పెంచితే ఇలాంటి ఆందోళన చేయాల్సిన అవసరం వుండదు కదా ఆని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు మానుకొని జీతం పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని తెలిపారు. ఏ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ చారి జిల్లా నాయకులు ఏ రామ్మోహన్ ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి సిఐటియు నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొని సంఘీభావం మద్దతు ప్రకటించారు

# కుమారధార తీర్థ ముక్కోటికి విస్తృత ఏర్పాట్లు

● యాత్రికుల కోసం అన్నప్రసాదం, తాగునీటి సౌకర్యాలు

**తిరుమల మార్చి 10(తెలుగు - వెలుగు):** తిరుమలలో మార్చి 14న శుక్రవారం జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థానికి భక్తులను అనుమతిస్తారు.అధికబరువు, ఆస్తమా గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రయివేటు వాహనాలను అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని భక్తులను కోరడమైనది. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు.మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచుతారు. అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 5 గంటల నుండి భక్తులకు పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, పులిహోర, సాంబారన్నం, పెరుగన్నం అందించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ప్రయివేటు సంస్థలు, వ్యక్తులు అన్నదానం చేసేందుకు అనుమతి లేదు. ఇంజినీంగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యంలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తున్నారు.. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్‌లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచనున్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట మార్చి 10(తెలుగు - వెలుగు):**రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు రాజంపేట మండలం తాళ్లపాక చెరువు నుండి రైతులకు కావలసిన నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీరందించేందుకు ఇప్పటికే అనేక కాలవలను ఆధునికరించామని,చెరువుల ద్వారా రైతులకు కావాల్సిన సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేయడంతో ఆ నిధులతో కాలువలను ఆధునికరించి చెరువులకు నీరు నింపామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉన్నప్పుడే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని, రైతును రాజుగా చేసేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రినారా లోకేష్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజు కు తాళ్లపాక నీటి సంఘం అధ్యక్షులు జవాజి అదృష్ట దీపుడు , ఇతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రైతులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ నాయుడు,జవ్వాజి మోహన్, లక్ష్మీ నరసయ్య, రామ గోవిందరాజు,వెంకటరాజు, జవ్వాజి నారాయణ, జవ్వాజి వంశీ, వీరనాల సుబ్బ నరసయ్య, మాజీ మండలాధ్యక్షులు బాపనయ్య నాయుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాగ్దేవికి డాక్టర్ ఖాదర్ వలి రాక

**ప్రొద్దుటూరు మార్చి 10(తెలుగు - వెలుగు):** స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలకు మంగళవారం కృషి రత్న, పద్మ శ్రీ పురస్కార గ్రహీత, స్వతంత్ర ఆహార ఆరోగ్య శాస్త్రవేత్త, మిల్లెట్ మ్యాన్ అఫ్ ఇండియా, డాక్టర్ ఖాదర్ వలి రానున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు తెలిపారు. “సిరి ధాన్యాలే సంపూర్ణ ఆరోగ్యం - ఈ ఒకే ఒక్క మార్పుతో నూరేళ్ల ఆరోగ్యం” అనే అవగాహన సదస్సు విద్యార్థులను ఉద్దేశించి మంగళవారం నాడు ముఖ్య అతిథి డాక్టర్ ఖాదర్ వలి ప్రసంగిస్తారని కళాశాల కరెస్పాండెంట్ జి.హుస్సేన్ రెడ్డి తెలిపారు. కావున విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రతి ప్రజా సమస్యను పరిష్కరించాల్సిందే



**పులివెందుల మార్చి 10(తెలుగు - వెలుగు):** పులివెందుల మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రతి ప్రజా సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తాసిల్దార్ నజీర్ అహ్మద్ పేర్కొన్నారు .సోమవారం గ్రీవెన్స్ ల్లో భాగంగా అధికారులతో ఆయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా గ్రీవెన్స్ ల్లో ప్రజలు అందిస్తున్న సమస్యలపై వినుతులను ఆయన స్వీకరించి అప్పటికప్పుడే అక్కడ ఉన్నటువంటి సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు పులివెందుల మున్సిపాలిటీలోని ప్రజలు కూడా గ్రీవెన్స్ పాల్గొని వారి సమస్యలను తాసిల్దార్ కు వివరిస్తున్నారు. రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శింగనమలలో ‘యువత పోరు’ పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు



**శింగనమల మార్చి 10(తెలుగు - వెలుగు):** మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్‌సీపీ ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి యువత పోరు పోస్టర్లను మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ , మాజీ ఎంపీ తలారి రంగయ్య,సమన్వయకర్త వీరాంజనేయులు,ఎంపీపీ యోగేశ్వరి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుందని వారు తెలియజేశారు.ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ‘యువత పోరు’ ర్యాలీ ప్రారంభం అవుతుంది. సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉరుసు సజావుగా జరుపుకోండి: లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి

**రామాపురం మార్చి 10(తెలుగు - వెలుగు):** రామాపురం మండలం లోని నీలకంఠ రావు పేట గ్రామం దర్బార్ సాయి నగరంలో నందు ఈనెల 13, 14,15 జరుగుతున్న శ్రీ సద్గురు దర్గా స్వామి ఉరుసు కార్యక్రమం సజావుగా శాంతియుతంగా మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకోవాలని లకిడిపల్లె సిఐ కొండారెడ్డి అన్నారు ఆయన సోమవారం దర్గా ఆవరణంలో హిందూ ముస్లిం సహోదరులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉరుసు కార్యక్రమంలో ప్రజలందరూ మత సామరస్యానికి ప్రతికగా జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రామాపురం మండలం తాసిల్దార్ రామాంజనేయులు హాజరై తగు సూచనలు చేయడమైనది



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రాయచోటి సంఘటనలో అక్రమ కేసులు తగదు

**పత్తికొండ మార్చి 10(తెలుగు - వెలుగు):** కడప జిల్లా రాయచోటి పట్టణంలో మార్చి 4వ తేదీన జరిగిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయ పార్వేటి ఉత్సవం సందర్భంగా జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం పత్తికొండ ఆర్డిఓకు హైందవ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు వీరాజు మాట్లాడుతూ,ఈ ఘటనలో హిందువులను రక్షించాల్సిన పోలీసులే పక్షపాత ధోరణితో హిందువులపైనే లాఠీచార్జి చేయడం, తప్పుడు కేసులు నమోదు చేయడం హిందూ సమాజాన్ని తీవ్రంగా బాధ కలిగించిందని, "హిందూ భక్తులపై అక్రమ కేసులు నమోదు చేయడం, హిందూ ఉత్సవాలను భంగం చేయడానికి కొన్ని శక్తులు కుట్రపన్నడం చాలా బాధాకరమని, తక్షణమే రాయచోటి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, హిందువులపై పెట్టిన తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలని, హిందువులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి." అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ నాయుడు పూనా మల్లికార్జున రామాంజి, బ్రహ్మయ్య కరణం నరేష్ చంద్ర, గోరంట్ల వినోద్, రవి, రామలింగ, వీరేష్, గోపాల్ ప్రతాప్, శ్రీ రంగన్న చంద్ర, రాఘవేంద్ర, శంకరయ్య చారి, సురేంద్ర, పాల్గొన్నారు.

# కడపలో సినీనటి కీర్తి సురేష్ సందడి

**- లాంచనంగా ది చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం**



**కడప మార్చి 10(తెలుగు - వెలుగు):** కడప నగరంలో ప్రముఖసినీనటి కీర్తిసురేష్ సందడి చేసింది ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్ 28వషోరూమ్ ను శనివారం లాంఛనంగాజ్యోతి ప్రజ్వల చేసి యజమానులుమర్రి వెంకటరెడ్డి, మర్రి జనార్ధన్రెడ్డి,వారి కుటుంబ సభ్యులతో కలిసిప్రారంభించారు. కీర్తి సురేష్ ప్రారంభించారు అనంతరం పూజాకార్యక్రమాలు ప్రారంభించారు.షాపింగ్ మాల్ కలియ తిరుగుతూవస్త్రాలను పరిశీలించింది. కీర్తిసురేషన్ ను చూసేందుకు పెద్ద సంఖ్యలోప్రజలు తరలి వచ్చారు. చేతులుఊపుతూ అభివాదం చేస్తూ ప్రజలతోసరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగాఆమె ముచ్చటించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ నాణ్యమైనవస్త్రాలకు దిచెన్నై షాపింగ్ మాల్లోషాపింగ్ చేయాలన్నారు. ప్రారంభోత్సవఆఫర్స్ కేవలం రూ.99 నుంచేప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవడం తగదు

**- శ్రామిక మహిళలపై హింసను ఆపాలి**

**పత్తికొండ మార్చి 10(తెలుగు - వెలుగు):**-అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని అక్రమ అరెస్టు చేయడం బాధాకరమని అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాయకురాలు కాంతమ్మ ఈశ్వరమ్మ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో అంగన్వాడీ ఉద్యోగులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి నాయకులు దస్తగిరి, వెంకటేష్ రెడ్డి, కాంతమ్మ, ఈశ్వరమ్మలు మాట్లాడారు. మహిళలు చిన్నారులపై రోజురోజుకు ఆకృత్యాలు పెరిగిపోతున్నాయని, పని ప్రదేశాల్లో లైవ్ ఇంకా వేధింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వివిధ శాఖలో పనిచేసిన ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# కషాయాల ద్వారా పండించిన ప్రకృతి ఉత్పత్తులతో పదికాలాలు జీవించొచ్చు



**రామాపురం మార్చి 10(తెలుగు - వెలుగు):** రసాయనాలు లేకుండా కషాయాల ద్వారా పండించిన ప్రకృతి ఉత్పత్తులు మానవులు తినడం ద్వారా పది కాలాలపాటు నిక్షింతగా జీవించవచ్చని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్ర సిబ్బంది తెలిపారు రామాపురం మండలంలో సోమవారం నిర్వహించిన ప్రకృతి ఉత్పత్తుల సేవా కేంద్రం లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను విక్రయించారు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు భలే గిరాకీ లభిస్తున్నది మండలంలో పలు గ్రామాలలో రైతులు పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పంటలను మండల కేంద్రమైన రామాపురంలోకి తీసు కువచ్చి విక్రయించారు ముఖ్యమైన కూరగాయల్లో ఆనప, అలసంద, బెండ, కాకర, మిరప, వంటి కూరగా యలు తీసుకురాగా వీటికి ఎక్కువ గిరాకీ ఉండడంతో అతి తొందరగా ఈ ప్రకృతి వ్యవసాయ కూరగాయలను అమ్మేశారు. దీంతో చాలామంది రైతులు పకృతి వ్యవసాయ కూరగాయాల్ని రసాయనాలు లేకుండా కషాయాలతో పండించే కూరగాయలపై ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. అంతేకాక ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను తినడం ద్వారా మానవునికి వివిధ రకాల రోగాల నుంచి కాపాడుకునే అవకాశం మెండుగా ఉందని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ రామాపురం శాఖ అధికారి వెంకటరామిరెడ్డి సుధాకర్ రెడ్డి సుధాకర్ కిరణ్ కుమార్ మరి కొంతమంది పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# కడపలో హిందూ ఐక్యవేదిక భారీ ర్యాలీ

**● హిందువులపై తప్పుడు కేసులు పెట్టిన ఎస్సై సిఐలపై చర్యలు తీసుకోవాలి ● విశ్వహిందూ పరిషత్ డిమాండ్**





**కడప మార్చి 10(తెలుగు - వెలుగు):** రాయచోటి వీరభద్రేశ్వర స్వామి ఫార్వేట ఉత్సవంలో హిందువులు ముస్లింలు మధ్యన జరిగిన ఘర్షణలో అన్యాయంగా హిందువులపై తప్పుడు కేసులు బనాయించిన రాయచోటి ఎస్సై నరసింహారెడ్డి సిఐలపై కఠిన చర్యలు తీసుకోవాలని కడప విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది కడప పట్టణంలోని మృత్యుంజయ స్వామి దేవస్థానం వద్ద నుంచి భారీ ర్యాలీ సమూహాంతో హిందూ ఐక్యవేదిక సభ్యులు మరియు వివిధ హిందూ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. వై జంక్షన్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ ఎల్ఐసి ఆఫీస్ మీదుగా కలెక్టర్ కార్యాల వద్దకు ర్యాలీ చేరుకోవడం జరిగింది అనంతరం అక్కడ హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఫార్వేట ఉత్సవంలో ఈ నెల నాలుగో తేదీన జరిగిన సంఘటన హిందూ మతానికి కించపరిచే విధంగా చేయడం జరిగిందన్నారు హిందూదేశంలో హిందువులకు స్వేచ్ఛ లేకుండా తమ పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేకుండా ఉండే విధంగా ప్రవర్తిస్తున్న పోలీసు వ్యవస్థ రాయచోటి సంఘటన పైన సమగ్ర విచారణ జరిపిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .అనాదిగా కొన్నివేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సవం పైన అక్కడ ఉన్న ఒక వర్గం వారు అడ్డుకోవడం దానికి పోలీసులు వంత పాడడం ,హిందువులు పైనే లాటించార్జ్ చేసి హిందువులని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య వెంటనే బేషరతుగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేసి దీనికి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఎస్సై నర్సింహారెడ్డి సిఐ ల పైన చర్యలు తీసుకోవాలని వీహెచ్పీ డిమాండ్ చేస్తుందని తెలిపారు భారతదేశంలోని హిందువులకు స్వేచ్ఛ లేదా అంటూ ప్రశ్నించడం జరిగింది అనంతరం కొంతమంది ప్రతినిధులు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ ఆచారాలు ప్రకారం పండగలగాని ఉత్సవాల నిర్వహించుకోవడం జరుగుతుందని దానికి సమయం తేదీ నిర్వహించేది పోలీసులు కాదని అది సాంప్రదాయపరంగా వచ్చే ఉత్సవాలను సంప్రదాయంగానే నిర్వహిస్తారు తప్ప నాయకులకు పోలీసులకు అవసరాలకు అనుగుణంగా నడిచేది కాదని సాంప్రదాయాలను తప్పకుండా పాటిస్తామని ఇలా హిందూ సాంప్రదాయాన్ని కించపరుస్తూ దాడులు చేయడం మరియు హిందువుల ఓపికను పరీక్షిస్తున్నారని ఒక మతం వారు సమన్వయం పాటిస్తే ప్రశాంతత ఉండదని ఇరువర్గాలు సమన్యాయం పాటిస్తేనే ఏదైనా పరిష్కారం అవుతుందని అలా కాకుండా దౌర్జన్య ద్వారంలో ప్రవర్తిస్తే తిరిగి దౌర్జన్యం చేయాల్సి వస్తుందని నాయకులు పేర్కొన్నారు దాడులకు ప్రతి దాడులు సమాధానం కాదని మేము శాంతియుతంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నాము కావున వీటి కారుకులైన సిఐ మరియు ఎస్ఐలపై చర్యలు తీసుకొని అంతేకాకుండా ఈ సంఘటనకు బాధ్యత లేని వారిపై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలం నుంచి హిందూ సోదరులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది

# కూటమి ప్రభుత్వంలో యాదవులకు ఎమ్మెల్సీ సీటు

**● హర్షం వ్యక్తం చేసిన కాయల రమణ యాదవ్**



**శింగనమల మార్చి 10(తెలుగు - వెలుగు):** తెలుగుదేశం పార్టీ లో యాదవ కులస్తులకు పెద్దపీట వేయడం సంతోషకరమని శింగనమల మండలం బండమీద పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీద రవిచంద్ర యాదవ్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించి యాదవులకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ మరియు కూటమి ప్రభుత్వంనకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలియజేశారు. అదే విధంగా అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా వెంకట శివుడు యాదవ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు యాదవ్ పదవులలో కొనసాగు తున్నారని అన్నారు. టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు.

# ప్రజలు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు మార్చి 10(తెలుగు - వెలుగు):** ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని, వారిలో అవగాహన పెంచేందేకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్భంగా సోమవారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన పై ఆటో అనౌన్స్ మెంట్ ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. విలేకరులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూకర్నూలు పట్టణంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 15 ఆటోలతో ట్రాఫిక్ హెల్మెట్ పై అవగాహన బ్యానర్లతో , ఒక రోజు ఆటో అనౌన్స్ మెంట్ ర్యాలీ నిర్వహించేందుకు ఆటో యూనియన్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు. రద్దీ ప్రాంతాలలో హెల్మెట్ పై అవగాహన చేస్తూ , సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ తో ఆటో లు తిరుగుతూ కర్నూలు పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తాయన్నారు. కర్నూలు ఆటో యూనియన్ వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సామాజిక భాధ్యత కలిగిన దాతల సహాకారంతో రద్దీ ప్రాంతాలైన బళ్ళారి చౌరస్తా, బస్టాండ్లు వంటి పలు ప్రదేశాలలో 4 అధునాతన డిజిటల్ బ్యానర్స్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ డిజిటల్ బ్యానర్స్ హెల్మెట్ ధారణ గురించి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేస్తాయన్నారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకేట్స్ ను ,125 మూవబుల్ బారికేడ్స్ ను ఇవ్వడం జరిగిందన్నారు. కర్నూలు బి. క్యాంపు కు చెందిన మహిళా ఆటో డ్రైవర్ గౌతమి మాట్లాడుతూ.ఇంట్లో పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఉద్యోగం చేయడం ఇష్టం లేక ఆటో యూనియన్ వారి సహాకారంతో ఆటో డ్రైవింగ్ ఫీల్డ్ ఎంచుకున్నానన్నారు. మహిళలు ఇంట్లోనే ఉండిపోకుండా ధైర్యంగా ఏదో ఒక వృత్తిలో రాణించాలన్నారు. మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులను బాధలకు గురి చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకుండా, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలన్నారు. అనంతరం సిఎంఆర్ - ప్రేమ్ రెడ్డి, సత్యనారాయణ, చందన బ్రదర్స్ - నాగ మునేశ్వరరావు, శశిధర్ రెడ్డి, నాగార్జున సిమెంట్ - సాంబశివారెడ్డి, సినియర్ మేనేజర్, (శ్రీశైలం ఆర్ ఎం సి- కోటిరెడ్డి) దాతలకు జిల్లా ఎస్పీ గారు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు, సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి, కేశవరెడ్డి, అబ్దుల్ గౌస్, రామయ్యనాయుడు, నాగరాజా రావు, గుణశేఖర్ బాబు మరియు ట్రాఫిక్ పోలీసులు, ఆటో యూనియన్ వారు ఉన్నారు.

# వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 122 ఫిర్యాదులు.**



**కర్నూలు మార్చి 10(తెలుగు - వెలుగు):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన సమస్యల ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. కర్నూల్ కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 122 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# హిందువులపై తప్పుడు కేసులు పెట్టిన ఎస్సై సిఐలపై చర్యలు తీసుకోవాలి

**● విశ్వహిందూ పరిషత్ డిమాండ్**



**రాజంపేట మార్చి 10(తెలుగు - వెలుగు):** రాయచోటి వీరభద్రేశ్వర స్వామి ఫార్వేట ఉత్సవంలో హిందువులు ముస్లింలు మధ్యన జరిగిన ఘర్షణలో అన్యాయంగా హిందువులపై తప్పుడు కేసులు బనాయించిన రాయచోటి ఎస్సై నరసింహారెడ్డి సిఐలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజంపేట విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు. వి.హెచ్ .పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేటలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు నిరసన తెలిపి సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్పి నాయకులు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పెంచల్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాయచోటిలో వీరభద్ర స్వామి ఫార్వేట ఉత్సవంలో ఈ నెల నాలుగో తేదీన జరిగిన సంఘటనకు నిరసనగా విహెచ్పి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజంపేటలో నిరసన ర్యాలీ చేయడానికి కూడా పోలీసుల అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. హిందూదేశంలో హిందువులకు స్వేచ్ఛ లేకుండా తమ పండగలు కూడా జరుపుకునే పరిస్థితి లేకుండా ఉండే విధంగా ప్రవర్తిస్తున్న పోలీసు వ్యవస్థ రాయచోటి సంఘటన పైన సమగ్ర విచారణ జరిపిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .అనాదిగా కొన్నివేల సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సవం పైన అక్కడ ఉన్న ఒక వర్గం వారు అడ్డుకోవడం దానికి పోలీసులు వంత పాడడం ,హిందువులు పైనే లాటించార్జ్ చేసి హిందువులని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య వెంటనే బేషరతుగా అరెస్టు అయిన వారందరినీ విడుదల చేసి దీనికి బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా ఎస్సై నర్సింహారెడ్డి సిఐ ల పైన చర్యలు తీసుకోవాలని వీహెచ్పీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. వి. హెచ్ . పి నాయకులు వంకాయల బాబు, శ్రావణ్ కుమార్, పెంచల్ రాజు, బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు ,పి కృష్ణ , పోతురాజు మస్తానయ్య ,హిమగిరిరాజు, తోట నగేష్ ,తోట శ్రీనివాసులు ,రామయ్య ,గుణ వర్మ ,తరుణ్ కుమార్ ,వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 11 మార్చి 2025



# ఫిర్యాదిదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు మార్చి 10(తెలుగు - వెలుగు):** అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన వినతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం వచ్చిన అర్జీలను వెంటనే పోర్టల్ లో రిజిస్టర్ చేయమని చెప్పినప్పటికీ, ఇంకా కొన్ని మండలాల్లో నమోదులో జీరో ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.అర్జీలు వచ్చిన వెంటనే పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీలను నాణ్యతగా, అర్జీ దారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీలను క్లోజ్ చేసేటపుడు వ్యక్తిగతంగా అర్జీదారులతో మాట్లాడి, అర్జీలకు పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఓడీలు/ఆర్డిఓలు/తహశీల్దార్లు/ఎంపిడిఓలు సిఎంఓ ఫిర్యాదుల విషయంలో కూడా పౌరులను సంప్రదించకుండా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.ఫిర్యాదులను పరిష్కారం చేసే సమయంలో అధికారులు అర్జీదారునితో ఖచ్చితంగా మాట్లాడి, వారికి ఎండార్స్మెంట్ అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల ఎండార్స్మెంట్ ను ఆడిట్ చేయడంలో కూడా వెనుకబడి ఉన్నారని, ఆడిట్ చేయడంలో పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సీఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 18, పత్తికొండ ఆర్డిఓ వద్ద 14, కర్నూల్ ఆర్డిఓ వద్ద 16, ఏడి సర్వే వద్ద 2, పోలీసు శాఖలో 2, దేవాదాయ శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిపిఓ, కర్నూలు డిఎస్పి, ఏపీఎమ్ఎస్ఐడిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి జెడ్ఎం లో వద్ద ఒక్కొక్క అర్జీ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని గడువు లోపు, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య రెవెన్యూ శాఖలో అర్జీలను గడువు లోపు త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్



**కడప టౌన్ మార్చి 10(తెలుగు - వెలుగు):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డి.ఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 50 వినతులు: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి మార్చి 10(తెలుగు - వెలుగు):** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 50 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 10 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, కార్పొరేటర్ కుడితి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ వార్డుల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేపల మార్కెట్ వద్ద వ్యర్థాలు కాలువల్లో వేయడం వలన దుర్గంధం వస్తోంది పరిష్కరించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఎస్.కే.బాబు కోరారు, తొండమాన్ చక్రవర్తి మార్గంలో కాలువలు లేనందున మురుగు నీరు ఇండ్లలోనికి వస్తున్నాయి పరిష్కరించాలని, పశుపర్తి సూపర్ మార్కెట్ వద్ద బోరు మరమ్మత్తులు చేయాలని, యుడిఎస్ సమస్య పరిష్కరించాలని, నగరపాలక సంస్థ ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న నా భర్త మృతించాడని, తనకు జీవనోపాధి కల్పించాలని, టీడీఆర్ బాండ్లు ఇప్పించాలని, ఇంటి పైన వాలిన చెట్టును తొలగించాలని, నీటి కొళాయి పన్ను ఎక్కువ వస్తోంది సరిచేయాలని, సంజీవయ్య నగర్లో రాకపోకల కోసం ఉన్న దారి ఆక్రమించారు శరచేయాలని, అన్నమయ్య నగర్, గోవింద నగర్ వద్ద ఆలయ నిర్మాణం పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు అడ్డుకోవాలని కోరారని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.



# స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుంది

**● స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**



**అన్నమయ్య జిల్లా మార్చి 10(తెలుగు - వెలుగు):** విద్యార్థులు చిన్ననాటి నుండే రోల్ మోడల్ గా ఎదగాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు మార్గాన ఉన్న అర్చన కళాశాల నందు సోమవారం ఉదయం పీఎం శ్రీ పాఠశాలల నుండి వచ్చిన 250 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు పెట్రోల్ లీడర్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్కౌట్ శిక్షణతో విద్యార్థులలో క్రమశిక్షణ సేవాభావం పెంపొందుతుందని అన్నారు. ఐదు రోజులపాటు సాగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్ నందు చేరి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. అనంతరం అర్చన కళాశాల కరస్పాండెంట్ మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ స్కౌటింగ్ ద్వారా విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం అలబడుతుందన్నారు. ప్రతి విద్యార్థి స్కౌటింగ్లో పాల్గొని సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ సి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు నాగరాజ, గైడ్ కెప్టెన్లు గోవిందమ్మ, స్వర్ణలత, వాణిశ్రీ , రాధ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప టౌన్ మార్చి 10(తెలుగు - వెలుగు):** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్ని కష్టాలే మిగులు

**● కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి ● మార్కెట్ సౌకర్యం అందించాలి ● కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**



**ఉరవకొండ మార్చి 10(తెలుగు - వెలుగు):** సిపిఎం పార్టీ దాని అనుబంధ రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ధర్నాలో నాయకులు మాట్లాడారు. ఉరవకొండ నుంచి కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్రగా రైతులు రైతు సంఘం నాయకులు వెళ్లారు. సోమవారం చేరుకొని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు కష్టాలు నివారించటంలో ప్రభుత్వాలు నాయకులు ధ్వజమెత్తారు. రైతు స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు పండించిన పంటకు తానే గిట్టుబాటు ధర నిర్ణయించే వెసలు బాటు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. పండించిన పంటకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్కు నాయకులు అందజేశారు.: ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్నాయుడు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సర్వీస్ అడిషనల్ లోడ్ ఉన్నవారు 50 శాతం రాయితీ పొందండి

**● ఏ.పీ. ఎస్.పి.డీ.సీ.ఎల్ ఏఈ శ్రీనివాసన్ రెడ్డి**



**రామాపురం మార్చి 10(తెలుగు - వెలుగు):** గృహ విద్యుత్ వినియోగదారులు తమ సర్వీసులకు అడిషనల్ లోడ్ కలిగి ఉన్న ఎడల వాటిని క్రమబద్ధీకరించుకొనుటకు రాయితీతోకూడిన అవకాశం కల్పించారు. విద్యుత్ సంస్థ వారు వినియోగదారులు వినియోగిస్తున్న అదనపు లోడ్లను అమ్మబద్ధీకరించుకున్న ఎడల వారు చెల్లించవలసిన డెవలప్మెంట్ చార్జెస్ ను ఒకసారి గా చెల్లించిన యెడల చెల్లించవలసిన మొత్తంలో 50 శాతం రాయితీగా పొందవచ్చునీ రామాపురం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసన్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశం 01.03.2025 నుండి 30.06.2025 ఉంటుందని ఆయన తెలిపారు.



# పశువుల వ్యాధులపై నిర్లక్ష్యం వహించవద్దు

**ఆస్పరి మార్చి 10(తెలుగు - వెలుగు):**నోరులేని మూగజీవాలకు వచ్చే వ్యాధుల పట్ల వాటి యజమానులు నిర్లక్ష్యం చూపరాదని పశువైద్యాధికారి రాజు సూచించారు. సోమవారం కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిన్న హొతూరు గ్రామంలో గాలి కుంట వ్యాధి సోకిన, లక్షణాలున్న పశువులకు ఇంజక్షన్లు అందించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో దాదాపు 100 పశువులకు ఇంజక్షన్ లు వేసినట్లు వైద్యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు రాజు, ఆంజనేయ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**- ఉద్దేశ పూర్వకంగానే,ధర్నా అంటున్న,తేదేపా నాయకులు**



**బొమ్మనహాల్ మార్చి 10(తెలుగు - వెలుగు):** మండలంలోని, బండూరు గ్రామానికి చెందిన విద్యార్థులతో, వైకాపా నాయకులు,ఉద్దేశపూర్వకంగానే రోడ్డుపై కూర్చోబెట్టించి కొద్దిసేపు ఆందోళన చేయించారని,టిడిపి నాయకులు అప్పారావు,గోవిందు, ఎర్రితాత,నాగరాజు,సంజప్ప, వ్యాఖ్యానించారు. సోమవారం బండూరు,ఉద్ధేహాల్ గ్రామాల మధ్య విద్యార్థులు రోడ్డు వేయాలని ధర్నా నిర్వహించారు.దీంతో వారు మాట్లాడుతూ,గతంలో కాలవ శ్రీనివాసులు మంత్రిగా ఉన్న సమయంలో గ్రావెల్ వేసి రోడ్డు వేయించారని గుర్తు చేశారు,గత ఐదు ఏళ్లలో రోడ్డు వేయలేదని చెప్పారు.ఆటోలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులని కొందరు వైసీపీ నాయకులు వారిని కిందకి దింపించి కొద్దిసేపు రోడ్డుపై కూర్చోబెట్టి ధర్నా చేసినట్లు ఫోటోలు తీయించారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి రోడ్డును బాగు చేయాలని ఉద్దేశంతో బీటీ రోడ్డు మంజూరుకు కాలవ శ్రీనివాసులు ఆదేశాలతో అధికారులు బీటీ రోడ్డు మంజూరుకు ప్రతిపాదన పంపించాలని చెప్పారు.కూటమి లో రోడ్లన్నీ బాగుపడుతున్నాయని వారు తెలియజేశారు,

# రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు తీరని అన్యాయం



**పత్తికొండ మార్చి 10(తెలుగు - వెలుగు):** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కర్నూలు జిల్లాకు పూర్తిగా అన్యాయం జరిగిందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజా సాహెబ్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో రాష్ట్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఐ నాయకులు స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి నాయకులు గురుదాస్, సురేంద్ర, కృష్ణయ్య తదితరులు మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం చేరుకుని డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎయిర్ పోర్ట్ సాధ్యం కాదు: కేంద్రం

**పెద్దపల్లి, 10(తెలుగు - వెలుగు):** తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ గడ్డం వంశీ చేసిన ప్రతిపాదనలపై కేంద్రం స్పందించింది. ఇక్కడ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు సాధ్యం కాదు. చుట్టూ కొండలు, ఎయిర్స్ స్పేస్ ఐఏఎఫ్ ఆంక్షలు ఉన్నాయి. ఇక్కడ గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఒక వేళ ప్రభుత్వం నుంచి వస్తే పరిశీలిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపీ కి రిప్లై ఇచ్చారు.

# విపక్షాల సమర్థతకు విషమ పరీక్ష !

పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. దేశంలో ఉన్న సమస్యయల దృష్ట్యా ఈ సమావేశాలే కీలకం. ఈ సమావేశాల్లో ఏ అంశంపై చర్చించాలి..చర్చించకూడదు.. సభాసమయాన్ని సద్వినియోగం చేసుకోవడమెలా అన్నది కూడా విపక్ష కాంగ్రెస్ చతురతపై ఆధారపడి ఉంది. అలాగే విపక్షాలు కూడా సమర్థత ప్రదర్శించాల్సి ఉంది. కేవలం అల్లరి చేసి వాకట్లు చేయడమో. ప్రతిష్టంభనతో సభ వాయిదా వేయించడం వల్లనో సమస్యలు చర్చకు రావు. ఇది గమనించి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. లేకుంటే అది విపక్ష పార్టీగా విఫలం అయినట్లే. ప్రధానంగా డిటిమిటేషన్ భయాలు, జనగణన,జిఎస్టీ, నిరుద్యోగం, ఔషధధరలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు వంటి ప్రధాన సమస్యలు దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ప్రధానంగా ఇప్పుడు డీలిమిటేషన్‌పై సర్వత్రా చర్చ నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై బిజెపి లేదా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణ బిజెపి నేతలు మాత్రం సీట్లు తగ్గవని అంటున్నారు. ఇంతకీ ఇప్పుడున్న సీట్లు తగ్గవా లేక, పెరిగే సీట్లు తగ్గవా అన్నది స్పష్టం చేయకుండా గోడవాటం పిల్లిలా వ్యవహరిస్తున్నారు. అమెరికా తరహాలోనే భారత్ కూడా ప్రజ్వాస్వామ్య వ్యవస్థ కలిగిన సమాఖ్య రాజ్యం. 1971లోని జనాభా నిష్పత్తి ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం వల్ల ఊహించని ప్రమాదాలు ఎదురవుతాయనే వాస్తవాన్ని గుర్తించాము. అయితే ఒక పరిష్కారాన్ని కనుగొనడానికి బదులు దాన్ని 2026 దాకా వాయిదా వేశాము. చివరి జనాభా గణన 2011లో జరిగింది. తదుపరి జనాభా గణన 2021లో జరగవలసి ఉండగా కోవిడ్ విలయం వల్ల వాయిదా వేశారు. 2021 నుంచి ఏదో ఒక సాకుతో జనాభా గణన జరగనే లేదు. తాజాగా కులగణన అంటూ కాంగ్రెస్ రాజకీయాలు మొదలు పెట్టింది. దీంతో సమాజంలో చీలిక తప్ప మరోటి రాదు. ఇది ఓ రకంగా అచ్చం రాజకీయ లబ్దికోసం చేస్తున్న డిమాండ్ తప్ప మరోటి కాదు. ఈ క్రమంలో 2026లో జనాభా గణన అనంతరం విధిగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరగవలసి ఉన్నది. ప్రతి రాష్ట్రానికి కేటాయించే సీట్ల సంఖ్యను కూడా అప్పుడే నిర్ణయిస్తారు. జనాభా పెరుగుదల అదుపులేకుండా జరిగినందుకు కొన్ని రాష్ట్రాలకు ప్రయోజనాలు కల్పిస్తారు. సంపూర్ణ ప్రజనన రేటు 2 శాతం, అంతకంటే తక్కువగా ఉండాలన్న నిర్దేశిత లక్ష్యాన్ని సాధించిన రాష్ట్రాలను సీట్ల కుదింపుతో శిక్షించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇలా కేవలం జనాభా ప్తరాపిదకిగా కాకుండా మధ్యేమార్గం



అవలంబించాల్సిన అసవరం ఇప్పుడు కనిపిస్తోంది. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని తమిళనాడు సిఎం స్టాలిన్ పోరుబాట పట్టారు. జనాభా నిష్పత్తి సూత్రానికి అనుగుణంగా ఆయా రాష్ట్రాల సీట్ల సంఖ్యను పునర్ నిర్ధారించడం ద్వారా దక్షిణ్నాది రాష్ట్రాలకు నష్టం జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పుడు లోక్‌సభలో 129 స్థానాలున్నా వారి గళం పెద్దగా విన్పించడం లేదు. ఇప్పుడా సీట్ల సంఖ్య మరింతగా తగ్గితే దక్షిణాది ప్రతినిధుల మాటను కేంద్రం పట్టించుకోదు. సీట్ల సంఖ్య తగ్గించబోమనే హామీలో నిజాయితీ కొరవడింది. ఇదే సందర్భంలో జనాభా అత్యధికంగా ఉన్న యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల సీట్ల సంఖ్యను పెంచబోమని కేంద్రం స్పష్టంగా ప్రకటించడం లేదు. సీట్ల సంఖ్య పునర్ నిర్ధారణకు జనాభా నిష్పత్తి సూత్రాన్ని అనుసరించిన పక్షంలో దక్షిణాది రాష్ట్రాల బలం మరింతగా తగ్గిపోతుంది. పర్యవసానంగా పార్లమెంటులో దక్షిణాది వారి గళం వినిపించే వారి సంఖ్యా తగ్గుతుంది. ఈ రాష్ట్రాల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం పెరుగుతంది. కొన్ని రాష్ట్రాలకు సీట్ల సంఖ్యను కుదించాలన్నా, పెంచాలన్నా ఇప్పుడున్న సీట్ల సంఖ్యను అనివార్యంగా పెంచాలి. రాష్ట్రాల సైజు బట్టి సీట్లను పెంచడం కూడా ఆలోచించాలి. లోక్‌సభకు ఎన్నికయ్యే ప్రతినిధుల సంఖ్యను విధిగా పెంచవలసి ఉంటుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, 1977లో రాజ్యాంగానికి 42వ సవరణ జరిగింది. లోక్‌సభలో ప్రస్తుతం రాష్ట్రాల నుంచి ఎన్నికైన ప్రతినిధులు 530 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 13 మంది ఉన్నారు. అధికరణ 81లోని నిబంధన 2(ఎ) ప్రకారం ప్రతి రాష్ట్రం నుండి లోక్‌సభకు ఎంతమంది ఎన్నిక కావాలనే విషయం ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. జనాభాకు, లోక్‌సభ సభ్యుల సంఖ్యకు గల నిష్పత్తి సాధ్యమైనంతవరకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉంటే పేచీ ఉండదు. ఇకపోతే ప్రధానంగా మరో రాజ్యాంగ సవరణ కూడా చేయాల్సి ఉంది. ఇప్పుడున్న ఎంపిలు, ఎమ్మెల్యేలు వరుసగా వారే ఎన్నికవుతూ వస్తున్నారు.. కలు,ధనబలం ద్వారా ఒక్కరే ఆరేడు పర్యాయాలు సభ్యులుగా ఉంటున్నారు. ఇది పోవాల్సిన అవసరం ఉంది. 140 కోట్లు ఉన్న దేశంలో కొందరే నిరంతరంగా చట్టసభలను గబ్బిలాల్లో పట్టుకుని వెళ్లాడుతున్నారు. ఇందులో అన్ని పార్టీల వారూ ఉన్నారు. ఇది పోతేనే దేశం బాగుపడదు. అలాగే ప్రజాస్వామ్యం బలపడదు. దీనిపై బిజెపి దృష్టి పెట్టాల్సి ఉంది. కనీసం రెండు టర్ములకు మించి ఎన్నిక కాకుండా రాజ్యాంగ సవరణ చేయాలి. మూడో దఫాలో అధికారం చేపట్టిన మోడీ అనేక ఆశలు కల్పించారు. ఇలాంటి సంస్కరణలు చేపడితే ప్రజలు ఆమోదిస్తారు. హర్షిస్తారు. రాజకీయ పార్టీల నేతలు జీవితాంతం చట్టసభల్లో తిష్టవేయకుండా చేస్తే..దేశ ప్రయోజనాలు కాపాడిన వారు అవుతారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు తమ సచ్ఛీలతను చాటుకోవాల్సి ఉంది. ముందుగా మోడీ ఇందుకు సిద్ధం కావాలి.

## కెనడా నూతన ప్రధానిగా మార్క్ కార్నీ

### - భారత్‌తో సంబంధాలు పునరుద్ధణకు పెద్దపీట

**న్యూఢిల్లీ,మార్చి10:** కెనడా లిబరల్ పార్టీ దేశ తదుపరి ప్రధానమంత్రిగా మార్క్ కార్నీని అత్యధిక మెజారిటీతో ఎన్నుకుంది. జస్టిన్ ట్రూడో స్థానంలో మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. తుది లెక్కల ప్రకారం, లిబరల్ పార్టీ నాయకత్వ ఓట్లలో పోలైన బ్యాలెట్లలో కార్నీ 85.9శాతంసాధించి గెలిచారు. జస్టిన్ ట్రూడో స్థానంలో కార్నీ బాధ్యతలు స్వీకరించి, కొంత కాలం మాత్రమే ఆ పదవిలో ఉంటాడు. ఎందుకంటే కెనడాలో అక్టోబర్ నాటికి ఎన్నికలు నిర్వహించాలి. విజయోత్సవ సభలో కార్నీ మాట్లాడుతూ ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్(యుఎస్) కెనడాను నియంత్రణ సాధించేందుకు ప్రయత్నిస్తోందని హెచ్చరించారు. ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. యుఎస్ కెనడా వనరులను, నీటిని, భూమిని, దేశాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కెనడియన్ కార్మికులు, కుటుంబాలు, వ్యాపారాలపై ట్రంప్ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. మార్క్ కార్నీ భారత్-కెనడా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆవిధంగా కృషి చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. న్యూదిల్లీతోనే కాకుండా సారూప్యత కలిగిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. భారత్‌పై తన వైఖరిని ఇదివరకే ఓ ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంచేసిన విషయం తెలిసిందే. తాజా వ్యాఖ్యలు ఆయనకు భారత్‌పై ఉన్న సానుకూల ధోరణిని వ్యక్తపరుస్తున్నాయి. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ( నిరుడు తమ పార్లమెంటులో మాట్లాడుతూ.. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలు ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు రాజేశాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. అనంతరం ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను తిప్పి పంపివేశాయి. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈనేపథ్యంలో కెనడాకు నూతన ప్రధానిగా అధికార లిబరల్ పార్టీ నేత మార్క్ కార్నీ ఎన్నికవ్వడం.. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# జట్టు గెలుపు కోసం ఎత్తులు వేయడంలో దిట్ట

- **రోహిత్ శర్మ అరుదైనా నాయకుడు**
- **విజయాల కోసం సొంత రికార్డులకు దూరం**

**న్యూఢిల్లీ,మార్చి10:** రోహిత్ శర్మ కెప్టెన్సీలో అత్యధిక విజయాలు సాధించిన ఘనత ఉంది. 2023లో ప్రపంచకప్ కూడా చేతిదాకా వచ్చి పోయింది. అదొక్కటే రోహిత్ కెప్టెన్సీలో జరిగిన పొరపాటుగా చూడాలి. దాదాపు ఆడిన ప్రతి మ్యాచ్‌లో పట్టుదలగా ఆడి జట్టును గెలిపించడంలో రోహిత్ దిట్ట. ధోనీ తరవాత అత్యధిక సకస్సెస్ రేట్ అతనిదే. కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ ఘనతలు పరిశీలిస్తే... ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, 2023 వన్డే ప్రపంచకప్ రన్నరప్ వంటివి ప్రధానంగా చెప్పుకోవాలి. టీమ్ ఇండియాకు నాయకత్వం వహించిన 55 మ్యాచ్‌ల్లో 41 గెలిచాడు. రోహిత్ విజయాల శాతం 75.92. సక్సెస్ రేటులో కోహ్లీ, ధోనీ కంటే ముందున్నాడు. ఒకే సైకిల్‌లో ఆసియాకప్ , టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. కెరీర్‌లో ఏ బ్యాటర్‌కు సాధ్యం కానివిధంగా మూడు వన్డే డబుల్ సెంచరీలు చేసిన రోహిత్ కెప్టెన్‌గా పూర్తిగా జట్టుకు అంకితమయ్యాడు. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో అతడు గణాంకాలను పట్టించుకోకుండా విజయం కోసమే ఆడటం మొదలుపెట్టాడు. ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేసి.. ప్రత్యర్థి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం అతడి నైజం. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్‌లో అతడు ఆడిన 11 మ్యాచ్‌ల్లో ఐదుసార్లు 40ల్లో వికెట్ సమర్పించుకొన్నాడు. అయినా.. ఒక శతకం, రెండు అర్ధశతకాలు వచ్చాయంటే ఏ స్థాయిలో ఆడాడో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో ఏకంగా 597 పరుగులు చేశాడు. ఈ ఛాంపియన్స్ ట్రోఫ్గీ ÷నైల్స్‌లో తన వైఖరికి పూర్తి విరుద్ధంగా 83 బంతుల్లో 76 పరుగులు చేశాడు. ఓపిగ్గా పిచ్‌పై ఎక్కువ సేపు ఉండేందుకు యత్నించాడు. ఇక తాను ఫామ్‌లో లేనని.. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో సిడ్నీ టెస్ట్ నుంచి స్వచ్ఛందంగా వైదొలగి బెంచ్‌పై కూర్చోవడం రోహిత్‌కే చెల్లింది. అదే హిట్‌మ్యాన్ దుబాయ్‌లో జరిగిన ఫైనల్స్‌లో నిలబడి



విజయం అందించాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్.. టీ20 వరల్డ్‌కప్.. ఛాంపియన్స్ ట్రోఫీ.. మూడు మెగా టోర్నీల్లో కలిపి భారత్‌కు ఒక్కటే ఓటమి..! వరుసగా మూడుసార్లు ÷నైల్స్‌కు చేర్చడమే కాదు.. అందులో రెండుసార్లు జట్టుకు టైటిల్స్‌ను అందించడం అంటే సామాన్యం కాదు. భారత క్రికెట్ కెప్టెన్సీలో సరికొత్త ప్రమాణాలను రోహిత్ పరిచయం చేశాడు. రోహిత్ శర్మ నాయకత్వంలో వ్యూహాల విషయంలో భారత జట్టు మిగిలిన టీమ్‌లకు అందనంత దూరంలో ఉంది. మైదానంలో ఏం చేయాలి.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరి పాత్ర ఏమిటీ అనే దానిపై సభ్యులకు క్లారిటీ ఉంటుంది. ప్రస్తుత జట్టు బ్యాటింగ్ ఆర్డర్‌లో అక్షర్‌ను పైకి తేవడం.. రాహుల్‌ను ఫినిషర్‌గా దింపడం వంటివి దీనిలో భాగమే. వ్యక్తిగత గణాంకాలకు దూరంగా ఉంటూ విజయాలను అందించే విషయంలో మిగిలిన ఆటగాళ్లకు రోహిత్ ఆదర్శంగా నిలిచాడు. ఆ తర్వాత నుంచే టీమ్ ఇండియాలో 'సెల్ఫ్‌లెస్' ప్లే వైఖరి మెరుగుపడింది. ఈ సిరీస్‌లో శ్రేయస్, కేఎల్ రాహుల్, అక్షర్, హార్దిక్ బ్యాటింగ్‌ల్లో ఇది స్పష్టంగా కనిపించింది. జట్టులో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని మాజీ కెప్టెన్ కోహ్లీ పెంచాడు. అలానే సెల్ఫ్‌లెస్' ఆటను రోహిత్ ముందుకు తీసుకెళ్లాడు. రోహిత్ తన సహచరులను సంపూర్ణంగా నమ్ముతాడు. వారిపై వచ్చే విమర్శలు పట్టించుకోడు. దీనికితోడు వారు ఫామ్ విషయంలో ఇబ్బందుల్లో ఉంటే తగినన్ని అవకాశాలు ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతాడు. ముఖ్యంగా గిల్ వంటి యువ ఆటగాడు ఫామ్‌లేమితో ఇబ్బందిపడుతున్నా.. అతడి స్థానాన్ని మార్చలేదు. షమీ వంటి సీనియర్ గాయం నుంచి కోలుకొని బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ ఆడేందుకు జట్టులోకి రావాలని యత్నించినా.. రోహిత్ అంగీకరించలేదు. అతడు పూర్తిగా కోలుకోకుండా వచ్చి గాయం తిరగబెట్టడం తనకు ఇష్టం లేదని నిర్మొహమాటంగా చెప్పాడు. ఫలితంగా షమీ పూర్తిగా కోలుకొని ఛాంపియన్స్ ట్రోఫీ ఆడి విజేతగా నిలవగలిగాడు.రోహిత్ గంటలకొద్దీ ప్రత్యర్థి ఆటగాళ్ల వీడియోలు చూస్తూ గడుపుతాడు. వారి లోపాలు.. బలహీనతల ఆధారంగా తన వ్యూహరచనకు పదును పెట్టుకొంటాడు. కాకపోతే.. తాను చూసింది.. మనసులో అనుకొంది మొత్తం చెప్పి బౌలర్లను గందరగోళానికి గురిచేయకుండా సూటిగా సుత్తి లేకుండా చెప్పడం రోహిత్ ప్రత్యేకత. రోహిత్ మైదానంలో ఒత్తిడిని కనిపించనీయడు. జట్టు ఓటమి అంచున ఉన్నా.. గెలుపునకు చివరివరకు ప్రయత్నించడం అతడి స్టైల్. 2018 ఆసియాకప్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై చివరి బంతికి జట్టు విజయం సాధించింది. ఇక టీ20 ప్రపంచకప్ ÷నైల్ మ్యాచ్ దీనికి ఉదాహరణ. స్టబ్స్, మిల్లర్, క్లాసన్ నిలకడగా దక్షిణాఫ్రికాను విజయం వైపు నడిపిస్తున్న వేళ హార్దిక్‌ను రంగంలోకి దించి ఫలితం రాబట్టాడు. 15వ ఓవర్ తర్వాత నుంచి మ్యాచ్‌పై పట్టుబిగించి దక్షిణాఫ్రికాను కుప్పకూల్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో రచిన్-యంగ్ జోడీ బలపడుతున్నవేళ పరిస్థితి చేజారక ముందే.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్‌ను రంగంలోకి దించి ఫలితాన్ని రాబట్టాడు. మ్యాచ్ మొత్తంలో స్పిన్నర్లతోనే 38 ఓవర్లు వేయించాడు. ఫలితంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ చాలా మందకొడిగా సాగింది. ఇలా వ్యూహాలు పన్నుతూ జట్టుకు విజయాలు అందించడంలో రోహిత్ మేటి అని చెప్పక తప్పదు.

# అందమైన భామతో కలిసి స్టేడియంలో మెరిసిన చాహల్



భార్య ధనుశ్రీతో అధికారికంగా విడాకులు తీసుకున్న తరువాత టీమ్ ఇండియా లెగ్ స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ ఒంటరి జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. కానీ ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌లో ఓ అందమైన భామతో హుషారుగా కన్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియో వైరల్ అవుతున్నాయి. ఈ అందమైన భామ ఎవరనే చర్చ నడుస్తోంది. దుబాయ్ వేదికగా ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా విజయంతో పాటు మరో దృశ్యం చర్చనీయాంశంగా మారింది. భార్య ధనుశ్రీతో విడాకులు తీసుకున్న తరువాత నిన్న ఒక్కసారిగా స్టేడియంలో మెరిశాడు. అది కూడా ఓ అందమైన భామతో కలిసి. అమ్మాయి పక్కన కూర్చుని మ్యాచ్ అసాంతం ఎంజాయ్ చేశాడు. చాహల్ పక్కన ఉన్న అమ్మాయి ఎవరనే చర్చ మొదలైంది. ఈ ఫోటోలు, వీడియోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ బ్యూటీతో డేటింగ్ చేస్తున్నాడంటూ ఊహాగానాలు వస్తున్నాయి. అసలీ అందమైన భామ ఎవరు..ఏమా కథ. ఈ అమ్మాయి పేరు ఆర్‌జే మహ్వాష్. సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేట్ చేస్తుంది. ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఆమె వాయిస్‌కు డిమాండ్ ఉంది. బిగ్‌బాస్, నెట్‌ఫ్లిక్స్‌లో సిరీస్ చేసేందుకు ఆఫర్ కూడా వచ్చిందని తెలుస్తోంది. సెక్షన్ 108 సినిమా ఈమెనే నిర్మించింది. ధనుశ్రీతో విడాకుల తరువాత యుజువేంద్ర చాహల్ ఈమెతో సన్నిహితంగా ఉంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇద్దరి డేటింగ్ గురించి వార్తలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. గత ఏడాది క్రిస్మస్ విందులో కూడా ఇద్దరూ కలిసి కన్పించారు. ఉత్తరప్రదేశ్ అలీగఢ్ యూనివర్శిటీలో డిగ్రీ చేసిన ఆర్‌జే మహ్వాష్ ఆ తరువాత ఢిల్లీలోని జామియా మిల్లియా యూనివర్శిటీలో మాస్ కమ్యూనికేషన్ పీజీ చేసింది. రేడియో జాకీగా కెరీర్ ప్రారంభించిన ఆర్‌జే మహ్వాష్ భారీగా అభిమానుల్ని సంపాదించుకుంది.

# ఛాంపియన్స్ ట్రోఫీ విజయంలో ఎవరు కీలకం?



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత్ కైవసం చేసుకున్న తరువాత దేశమంతా టీమ్ ఇండియా ఆటగాళ్లపై ప్రశంసలు కురిపిస్తోంది. ఒక్క ఓటమి లేకుండా అందర్నీ ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న తీరుకు హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు. లీగ్ దశ నుంచి సెమీఫైనల్స్, ఫైనల్స్ అన్నింటా టాస్ ఓడినా విజయం మాత్రం దూరం కాలేదు. రోహిత్ శర్మ నేతృత్వంలో టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకోవడంలో క్రెడిట్ ఎవరికి దక్కుతుందనేది ప్రధానంగా ఇప్పుడు చర్చనీయాంశమైంది. ముఖ్యంగా రోహిత్ శర్మకు పెద్ద పీట వేయాలి. ఎందుకంటే డెడ్లీ పిచ్‌పై నలుగురు స్పిన్నర్లతో రంగంలో దిగి ఎప్పటికప్పుడు బౌలింగ్ మార్చుతూ సమయానుకూలంగా వికెట్లు దక్కించుకుని టీమ్ ఇండియాను విజయం దిశగా నడిపించాడు. అద్భుతమైన ఫామ్‌తో అందరి నోళ్లు మూయించాడు. సీనియర్లు ఇక ఆటకు దూరం కావల్సిందే, రిటైర్‌మెంట్ ప్రకటించాల్సిందే అంటూ వచ్చిన విమర్శలు ఇప్పుడు ఆగిపోయాయి. ఎందుకంటే జట్టు విజయంలో ఆ సీనియర్లే దిక్కయ్యారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్ అవసరానికి తగ్గట్టుగా ఆడి రాణించారు. ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ చెలరేగడం, పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీతో సమాధానం చెప్పడం, సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ నిలబడి గెలిపించడం అందరికీ తెలిసిందే. మొన్నటి వరకు విమర్శలు ఎదుర్కొన్న ఈ ముగ్గురు సీనియర్లు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఇక టీమ్ ఇండియా విజయంలో బౌలర్లదే పైచేయి అని చెప్పాలి. ఎప్పటికప్పుడు వికెట్లను పడగొడుతూ ప్రత్యర్థి జట్లను ఇరకాటంలో పెట్టగలిగారు. ముఖ్యంగా మొహమ్మద్ షమి, వరుణ్ చక్రవర్తిలు చెరో మ్యాచ్‌లో ఐదు వికెట్ల ఫీట్ సాధించడం విశేషం. ఇక కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ స్పిన్‌తో ప్రత్యర్థుల్ని కట్టడి చేయగలిగారు. మొత్తానికి బౌలర్లు, సీనియర్లు కలిపి ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియాను ఛాంపియన్‌గా నిలిపారు.

# మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతా

**● మా గురించి దుష్ప్రచారం చేయొద్దు: టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. కీలకమైన మ్యాచ్ లో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్న రోహిత్ శర్మ తన కెరీర్ ప్లాన్ పై స్పందించాడు. తాను వన్డే ఫార్మాట్ నుంచి రిటైర్ కావడం లేదని స్పష్టం చేశాడు. తాను రిటైర్ అవుతున్నానంటూ దుష్ప్రచారం చేయవద్దని సైతం రోహిత్ శర్మ సూచించాడు. మరికొన్నేళ్ల పాటు వన్డేలు ఆడతానని చెప్పడంతో 2027 వన్డే వరల్డ్ కప్ నెగ్గడమే రోహిత్ శర్మ బిగ్ టార్గెట్ అని హాట్ టాపిక్ అవుతోంది.మాకు మద్దతు తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. దుబాయ్ మాకు హోమ్ గ్రౌండ్ కాదు కానీ ప్రేక్షకుల మద్దతుతో దీన్ని మా హోమ్ గ్రౌండ్‌గా మార్చారు. ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది. మా స్పిన్నర్లపై ఎన్నో చాలా అంచనాలు ఉన్నాయి. అందుకు తగ్గట్లుగా వారు రాణించారు. మంచి బౌలింగ్‌తో టోర్నీకి వచ్చాం. కేఎల్ రాహుల్ స్థిరంగా ఉన్నాడు. నిలకడగా ఆడుతూ ఒత్తిడికి ఎప్పుడూ భయపడలేదు. ఒత్తిడిలో తను సరైన షాట్లను ఎంచుకుంటాడు. బ్యాటర్లు కీలక సమయంలో రాణించి పరుగులు చేశారు. వరుణ్ చక్రవర్తిలో ఏదో తెలియని మ్యాజిక్ ఉంది. ఇలాంటి పిచ్‌లపై ఆడితే జట్టులో కచ్చితంగా వరుణ్ లాంటి ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ కోరుకుంటాడు. మొదట్లో ఆడకపోయినా, తరువాత అవకాశాలు సద్వినియోగం చేసుకుని వికెట్ల వేట కొనసాగించాడు. మాకు ఎంతో మద్దతు తెలిపిన అభిమానుకు థ్యాంక్స్. వారికి మా అందరి తరఫున కృతజ్ఞతలు. 'గతంలో వరల్డ్ కప్ ముందు అప్పటి కోచ్ రాహుల్ ద్రావిడ్ తో మాట్లాడా. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సైతం కోచ్ గౌతం గంభీర్ తో నా బ్యాటింగ్ గురించి మాట్లాడాను. భిన్నంగా ట్రై చేయాలని, జట్టు కోసం నా శైలిని మార్చుకుని మొదట్నుంచీ దూకుడుగా ఆడాలని చర్చించా. కొన్ని ప్రయోగాలు చేసినప్పుడు అన్ని ఫలితాలు మనకు అనుకూలంగా రావు. స్వభావాన్ని బట్టి అర్థం చేసుకుని ఆడటం కాకుండా, అటాకింగ్ మోడ్ లోకి వెళ్లాను. జట్టు ప్లాన్ ప్రకారం చాలా వరకు అమలు చేశాం. మాకు బ్యాటింగ్ లో డెప్త్ ఉంది. 5, 6 వికెట్లు తరువాత సైతం జడేజా బ్యాటింగ్ కు వస్తాడు. దాంతో చివర్లో వాళ్లు ఫినిష్ చేస్తారని గట్టిగా నమ్మేవాడ్ని. అందువల్లే చాలా మ్యాచ్ లలో వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు సమర్పించుకున్నానని' రోహిత్ శర్మ తెలిపాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో మొదట న్యూజిలాండ్ ను 50 ఓవర్లలో 7 వికెట్లకు 251కే కట్టడి చేసిన భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు నెగ్గిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. గంగూలీ కెప్టెన్సీలో ఒకసారి, ధోనీ సారథ్యంలో ఒకటి, తాజాగా రోహిత్ శర్మ మూడో కప్ అందించాడు.



# అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్

**● సోషల్ మీడియాలో పుకార్లపై జడేజా**



2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత టీమ్‌ఇండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై రోహిత్, విరాట్ ఆదివారం మ్యాచ్? అనంతరం స్పందించారు. ఇప్పట్లో రిటైర్మెంట్ ఆలోచనలు లేవని క్లారిటీ ఇచ్చేశారు. కానీ, జడేజా మాత్రం కచ్చితంగా వైట్?బాల్ క్రికెట్?కు గుడ్? బై చెబుతాడని ప్రచారం కొనసాగింది. ఫైనల్ మ్యాచ్?లో జడేజా తన బౌలింగ్ కోటా పూర్తి చేసిన తర్వాత విరాట్?ను హగ్ చేసుకున్నాడు. అయితే జడ్డూ తన కెరీర్?లో ఆఖరి స్పెల్ బౌలింగ్ చేసేశాడని, అందుకే విరాట్? ఎమోషల్ హాగ్ ఇచ్చాడని వార్తలు వచ్చాయి. కానీ, మ్యాచ్ తర్వాత జడ్డూ కూడా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడలేదు. ప్రస్తుతం తన రిటైర్మెంట్?పై ప్రచారం సాగుతున్న నేపథ్యంలో జడ్డూ తాజాగా స్పందించాడు. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ షేర్ చేశాడు. 'అనవసరమై పుకార్లు వద్దు, థాంక్స్' అంటూ ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చాడు. అంటే తన రిటైర్మెంట్?పై వస్తున్నవన్నీ రూమర్సే అని జడ్డూ ఈ విధంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాను కూడా మరికొంత కాలం వన్డేల్లో కొనసాగనున్నట్లు చెప్పకనే చెప్పాడు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు. ఓ వైపు ట్రోఫీ నెగ్గిన ఆనందం, మరోవైపు సీనియర్లు ఇంకా జట్టులో కొనసాగుతున్నందుకు హ్యాపీగా ఫీలవుతున్నారు. ఛేజింగ్ చివర్లో హార్దిక్ పాండ్య ఔట్ అవ్వడం వల్ల రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. అప్పటికి భారత్ విజయానికి 15 బంతుల్లో 11 పరుగులు కావాలి. జడ్డూ తాను ఎదుర్కొన్న తొలి రెండు బంతుల్లో 4 పరుగులు చేశాడు. ఇక 7 బంతుల్లో 2 పరుగులు కావాల్సి దశలో జడ్డూ ఫోర్ బాది, ఒక ఓవర్ మిగిలి ఉండగానే మ్యాచ్ ముగించేశాడు. అనంతరం పుష్ప రేంజ్?లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. జడ్డూ అంటే నేషనల్ కాదు ఇంటర్నేషన్ అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.

# ఐపీఎల్ సీజన్ నుంచి తప్పుకున్న ?హ్యారీ బ్రూక్


**- హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం**

ఐసీసీ ఛాంపియన్స్ 2025 ట్రోఫీ ఘనంగా ముగిసింది. మరో 12 రోజుల్లో మెగా లీగ్ ఐపీఎల్ 2025 అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో దిల్లీ క్యాపిటల్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓ స్టార్ ప్లేయర్ జట్టుకు దూరం కానున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్ నుంచి తాను తప్పుకుంటున్నట్లు ఇంగ్లాండ్ స్టార్?బ్యాటర్?హ్యారీ బ్రూక్ తెలిపాడు. తదుపరి సిరీస్‌ల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు క్షమాపణలు కూడా చెప్పాడు. అయితే ఆ మధ్య జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రూ.6.25 కోట్ల భారీ ధరకు బ్రూక్‌ను దిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. పైగా బ్రూక్.. డబ్బులు పెట్టిన కొనుగోలు చేశాక ఐపీఎల్ నుంచి వైదొలగడం ఇది వరుసగా రెండో సారి. గత సీజన్ లోనూ వ్యక్తిగత కారణాలతో దూరమయ్యాడు.బీసీసీఐ కొత్త రూల్స్ ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్, ఆ తర్వాత ఐపీఎల్ నుంచి తప్పుకోకూడదు. ముఖ్యంగా సరైన కారణంగా లేకుండా తప్పుకుంటే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కాబట్టి హ్యారీ బ్రూక్‌పై బ్యాన్ పడే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఓటమి నేపథ్యంలో ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్సీకి జోస్ బట్లర్ రాజీనామా చేశాడు. అతడి స్థానంలో బ్రూక్ కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యే అవకాశం ఉంది. అందుకే అతడు జట్టు కోసం ఇప్పుడు ఐపీఎల్ ను వదులుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

# అయ్యర్‌పై రోహిత్ శర్మ ప్రశంసలు

**● అతడు ఓ సైలెంట్ హీరో అంటూ పొగడ్తలు**

ఛాంపియన్స్ ట్రోఫీలో నిలకడగా రాణించిన టీమ్‌ఇండియా టైటిల్ దక్కించుకుంది. ఈ టోర్నీలో జట్టు మొత్తం అద్భుతంగా రాణించింది. ఒక్కో మ్యాచ్?లో ఒక్కో ప్లేయర్ అదరగొట్టాడు. ఈ విజయంలో జట్టులోని ప్లేయర్లంతా ముఖ్య పాత్ర పోషించారు. మరీ ముఖ్యంగా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్. నాలుగో స్థానంలో వచ్చిన అయ్యర్ ఈ టోర్నీలో జట్టుకు వెన్నుముకలా నిలబడ్డాడు. దీంతో కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్?పై ప్రశంసలు కురిపించాడు. ఫైనల్ మ్యాచ్ అనంతరం అయ్యర్ గురించి రోహిత్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అతడు ఓ సైలెంట్ హీరో అని హిట్?మ్యాన్ కొనియాడాడు. 'పరిస్థితులు కష్టంగా ఉంటాయని మాకు తెలుసు. కానీ, అందుకు మేము బాగా అలవాటు పడ్డాం. ఛాంపియన్స్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ బంగ్లాతో ఆడాం. ఆ మ్యాచ్?లో 230 పరుగుల లక్ష్య ఛేదనే. కానీ వికెట్ కొంచెం నెమ్మదిగా ఉందని మాకు తెలుసు. అప్పుడు భాగస్వామ్యాలు నెలకొల్పడం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు' 'పాకిస్థాన్, కివీస్?తో ఆడిన లీగ్ మ్యాచ్?ల్లోనూ శ్రేయస్ ఆదుకున్నాడు. ఇక ఫైనల్ మ్యాచ్?లో నేను మూడో వికెట్?గా ఔటయ్యాను. ఆ పరిస్థితుల్లో జట్టుకు 50-70 పరుగుల భాగస్వామ్యం అవసరం. అప్పుడు శ్రేయస్ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేశాడు. అతడు ఈ టోర్నమెంట్?లో సైలెంట్ హీరో అని మర్చిపోవద్దు' అని రోహిత్ శర్మ వ్యాఖ్యానించాడు.ఛాంపియన్స్ ట్రోఫీలో శ్రేయస్ అయ్యర్ టీమ్?ఇండియాకు చాలా కీలకమయ్యాడని రోహిత్ అభిప్రాయపడ్డాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో విరాట్ కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు కష్టకాలంలో ఉన్నప్పుడు శ్రేయస్ ఆదుకున్నాడని హిట్?మ్యాన్ ప్రశంసించాడు.కాగా, గతేడాది అయ్యర్ తన



కెరీర్‌లో కఠిన పరిస్థితులను చవిచూశాడు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అయ్యర్‌ను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అంతేకాకుండా జాతీయ జట్టుకు కూడా అయ్యర్ దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి పని అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ అయ్యర్ మాత్రం పడిలేచిన కెరటంలా తిరిగొచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 పరుగలు చేశాడు. ఈ క్రమంలో ఓవరాల్?గా ఈ టోర్నీలో ఎక్కువ పరుగులు చేసిన రెండో బ్యాటర్?గా నిలిచాడు. అలాగే టీమ్‌ఇండియా తరఫున హయ్యెస్ట్ రన్స్ శ్రేయస్ అయ్యర్?వే కావడం విశేషం.

# కీర్తి సురేష్‌ను భయపెట్టిన పాత్ర ..!



కేరళలో పుట్టినప్పటికీ తమిళ్‌లో ఎక్కువ సినిమాలు చేసి తమిళ ముద్దుగుమ్మ అనిపించుకున్న కీర్తి సురేష్ ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని మొదలు పెట్టింది. సుదీర్ఘ కాలంగా ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకోవడంతో కీర్తి సురేష్ చాలా ఆనందంగా ఉంది. కోలీవుడ్‌లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా దూసుకు పోతుంది. మరో వైపు బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌ను సైతం అక్కడ చేస్తుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి మంచి క్రేజ్, డిమాండ్ ఉంది. ఇంతగా బిజీగా ఉన్న సమయంలో కీర్తి సురేష్ పెళ్లి చేసుకోవడంను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. మరో ఐదేళ్లు ఆగిన తర్వాత పెళ్లి చేసుకుని ఉంటే కెరీర్‌లో చాలా సాధించి ఉండేవారు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా కీర్తి సురేష్ ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా తన కెరీర్‌లో అత్యంత కఠినమైన సమయం ఏంటని, తన కెరీర్ మొత్తం మీద షూటింగ్ చేస్తున్న సమయంలో ఛాలెంజింగ్‌గా అనిపించిన సినిమా ఏంటి అనే విషయాలపై కీర్తి సురేష్ స్పందించింది. తెలుగులో నటించిన మహానటి సినిమా సమయంలో కీర్తి సురేష్ తీవ్రమైన ఒత్తిడికి గురి అయిందట. మహానటి సావిత్రి పాత్రను తాను పోషించగలనా అనే అనుమానం వ్యక్తం చేసిందట. ఎంతో మంది చేయలేం అంటూ తిరస్కరించిన తర్వాత కీర్తి సురేష్ ఛాలెంజ్‌గా తీసుకుని సావిత్రి పాత్రలో నటించింది. సినిమాలో అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ అవార్డును సైతం సొంతం చేసుకుంది. మహానటి సినిమాలోని కీర్తి సురేష్ నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా ఆ సినిమా కారణంగా పాన్ ఇండియా రేంజ్‌లో కీర్తి సురేష్ కి మంచి డిమాండ్ పెరిగింది. ఇండస్ట్రీలో కీర్తి సురేష్ అంటే ఓ బ్రాండ్ అనే స్థాయిలో మహానటి సినిమా ఆమెకు పేరు తెచ్చి పెట్టింది. ఆ సినిమా కారణంగా చాలా లేడీ ఓరియంటెడ్ సినిమా ఆఫర్లు కీర్తి సురేష్ వద్దకు వచ్చాయి. అందులో కొన్నింటికి ఓకే చెప్పిన కీర్తి సురేష్ ఆ సినిమాల్లోనూ తన నటనతో మెప్పించింది. కీర్తి సురేష్ టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్ల కోసం వెయిట్ చేస్తుంది. మరో వైపు కోలీవుడ్‌లో మాత్రం క్రమం తప్పకుండా సినిమాలు చేసేందుకు గాను ఆఫర్లు వస్తూనే ఉన్నాయి.

## కన్నప్ప' నుంచి... 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ప్రేమ పాట విడుదల




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై పాజిటివ్ బజ్ ఏర్పడిన సంగతి తెలిసిందే. శివా శివా శంకర పాట, రీసెంట్‌గా రిలీజ్ చేసిన రెండో టీజర్‌తో సినిమా మీద అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ మూవీని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మరింతగా ప్రమోషనల్ కార్యక్రమాలను పెంచేశారు. ఈ సందర్భంగా ఓ బ్యూటీఫుల్ లవ్ మెలోడీ సాంగ్‌ను సోమవారం నాడు రిలీజ్ చేశారు.విష్ణు మంచు, ప్రీతి ముకుందన్ కనిపించే 'సగమై.. చెరిసగమై' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటను రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ బాణీ హృదయాన్ని హత్తుకునేలా ఉంది. శ్రీమణి సాహిత్యం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సాంగ్ చిత్రీకరించిన తీరు, ఇక ప్రభు దేవా, బృందా కొరియోగ్రఫీ చేసిన విధానం, విష్ణు మంచు–ప్రీతి ముకుందన్‌ను చూపించిన తీరు, వారిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది.శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను వెండితెరపై ఆవిష్కరించబోతోన్నారు. విష్ణు మంచు కన్నప్పగా, అక్షయ్ కుమార్ శివుడిగా, ప్రభాస్ రుద్రుడిగా, కాజల్ పార్వతీ మాతగా ఈ చిత్రంలో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్‌లాల్, బ్రహ్మానందం వంటి అద్భుతమైన తారాగణంతో తెరకెక్కిన కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## శ్రీలీలకు చిరు సత్కారం



మెగాస్టార్ చిరంజీవి ఉమెన్స్ డే సందర్భంగా తన చెల్లెళ్లు మాధవి రావు, విజయ దుర్గ, తల్లి అంజనీదేవి, భార్య సురేఖతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ తనతో పని చేసిన హీరోయిన్లతో పాటూ ప్రతీ ఒక్కరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన విషయం తెలిసిందే. అయితే అదే రోజు టాలీవుడ్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల కూడా చిరంజీవిని కలిసి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్న ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసి అందరికీ షాకిచ్చింది. ప్రస్తుతం విశ్వంభర షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోస్ లో వేసిన స్పెషల్ సెట్స్ లో జరుగుతుంది. అదే స్టూడియోలో మరో షూటింగ్ లో ఉన్న శ్రీలీల, చిరంజీవి అక్కడే ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆయన్ను కలవడానికి విశ్వంభర సెట్స్ కు వెళ్లింది. ఆ రోజు ఉమెన్స్ డే కావడంతో చిరంజీవి అక్కడే శ్రీలీలను శాలువా కప్పి సన్మానించి దుర్గాదేవి ప్రతిరూపమున్న శంఖాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలీలనే సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. ఓజీ శంకర్ దాదా ఎంబీబీఎస్ అంటూ మెగాస్టార్ తో దిగిన ఫోటోలను షేర్ చేసింది శ్రీలీల. మెగాస్టార్ ఆమెకు ఇచ్చిన ఆతిథ్యానికి ఎంతో సంబరపడిపోయిన శ్రీలీల, సెట్స్ లో తాను తిన్న రుచికరమైన ఉప్మా మరియు దోసెల గురించి కూడా ప్రస్తావించింది. ఉమెన్స్ డే రోజున చిరంజీవి గారు తనకు ఇచ్చిన బహుమతి చాలా ప్రత్యేకమని శ్రీలీల ఆ ఫోటోలను షేర్ చేస్తూ చెప్పుకొచ్చింది. ఇక శ్రీలీల నటించిన రాబిన్‌హుడ్ సినిమా రిలీజ్ కు రెడీ గా ఉంది. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మార్చి 28న రిలీజ్ కానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్ డిఫరెంట్ గా జరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఎట్రాక్ట్ చేస్తున్నాయి. దీంతో పాటూ బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న ఆషికి3 కోసం కూడా శ్రీలీల రెడీ అవుతుంది. మొత్తానికి శ్రీలీల పలు ఇండస్ట్రీల్లో తన సత్తా చాటుతూ రోజురోజుకీ మరింత బిజీగా మారిపోతుంది.

## అందాల తారకు లక్కీ ఆఫర్




'హరిహర వీరమల్లు సినిమాలో పంచమి అనే పాత్రలో నటిస్తోంది నిధి అగర్వాల్. ఆమె పాత్రలో గ్లామర్‌తో పాటు యాక్షన్ కూడా బాగానే ఉంటుందట. ఇప్పుడు నిధి అగర్వాల్‌కి మరో క్రేజీ ఛాన్స్ దొరికిందట. తమిళ హీరో సూర్య తెలుగులో ఎప్పుడు మంచి సినిమా చేస్తారా? అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఆ సమయం ఇప్పుడు వచ్చేసింది.ఈ క్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పారు. ఏ గెటప్‌లు, సందేశాలు ఏమీ లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పారు. ఈ సినిమా జూన్ నుంచి ప్రారంభం కాబోతుంది. అయితే ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌కి స్కోప్ ఉందట. రెండో హీరోయిన్‌గా నిధి అగర్వాల్‌ను తీసుకోవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సితార నాగవంశీ ఈ సినిమాకి నిర్మాత. అన్నట్టు ఈ సినిమాకు మెయిన్ హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారు. హరిహర వీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ పాత్ర విషయానికి వస్తే.. ఆమె పాత్ర చాలా బలంగా ఉంటుందని, సినిమాలో ఆమెకి ఓ బ్యాక్ స్టోరీ కూడా ఉంటుందని తెలుస్తోంది.

## అఖిల్ స్ట్రాంగ్ లైనప్..



అఖిల్ అక్కినేని కెరీర్ గత కొన్ని సంవత్సరాలుగా చాలా అప్‌డౌన్స్ చూస్తున్నాడు. అక్కినేని వారసుడిగా భారీ అంచనాలతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినా, వరుస పరాజయాలు అతని మార్కెట్‌ను బాగా దెబ్బతీశాయి. ముఖ్యంగా ఏజెంట్ భారీ అంచనాల మధ్య విడుదలై, ఊహించని స్థాయిలో డిజాస్టర్ అవ్వడం అతనికి బిగ్ షాక్ లాంటిది. ఆ సినిమా తర్వాత అఖిల్ మళ్లీ పబ్లిక్ అప్పియరెన్స్‌లకు దూరంగా ఉంటూ, కొత్త సినిమాల ఎంపిక విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడనే టాక్ ఉంది. క్రియేషన్స్ బ్యానర్‌లో ఒక సినిమా, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో మరో సినిమా లైనప్‌లో ఉన్నాయి. అయితే వీటిలో ఏ సినిమా ముందు సెట్స్‌పైకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. అన్నపూర్ణ స్టూడియోస్‌లోని ప్రాజెక్ట్ వచ్చే ఏడాది జనవరిలో మొదలవ్వొచ్చని సమాచారం. కానీ ఇంకా ప్రీ–ప్రొడక్షన్ పనులు సరిగా స్టార్ట్ కాలేదు. %ఖు౦% క్రియేషన్స్ ప్రాజెక్ట్ కూడా పూర్తిగా లాక్ కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడు కొత్తగా అఖిల్‌కు మరో ఆసక్తికరమైన ఆఫర్ వచ్చింది. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ స్వయంగా నాగార్జున, అఖిల్‌ను కలిసి ఒక కథ వినిపించినట్లు టాలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పూరీ ఇటీవల లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో తీవ్రంగా నిరాశపరిచాడు. కానీ ఇప్పుడిప్పుడే తన రైటింగ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ మళ్లీ ట్రాక్‌లోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన కథ వినిపించడమే కాకుండా, ఇది అఖిల్‌కు సరైన మాస్ మేకోవర్ ఇస్తుందనే కాన్సెప్ట్‌తో ముందుకొచ్చాడట. ఈ మూడు సినిమాలే కాకుండా, మురళీ కిషోర్ అబ్బూరుతో చేయబోయే ప్రాజెక్ట్ గురించి కూడా బజ్ ఉంది. చిత్తూరు బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందే ఈ సినిమాపై కూడా నాగార్జున ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు టాక్. అలాగే ఈ సినిమాను %ఖు౦% క్రియేషన్స్‌తో కలిసి నిర్మించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అఖిల్ కోసం మూడు కాకుండా నాలుగు ఆఫర్లు లైనప్‌లో ఉన్నట్లుగా తెలుస్తోంది.

## 'రామాయణ్' కీలక సన్నివేశాల చిత్రీకరణ



బాలివుడ్ స్టార్ హిరో రణబిర్ కపూర్ రాముడిగా, హీరోయిన్ సాయి పల్లవి సీతగా బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ రామాయణ్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నారు. కాగా ఈ సినిమా తాజాగా ముంబైలో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. దీనిలో భాగంగా యష్ రణబీర్ కపూర్‌లపై కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ఇక, తదుపరి షెడ్యూల్ వచ్చే వారం నుంచి ముంబైలోనే ప్రారంభించనున్నారు. ఆ షెడ్యూల్‌లో యష్‌తో పాటు ప్రధాన తారాగణంపై యుద్ధ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నారు.దర్శకుడు నితేష్ తివారీ రామాయణం రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగాన్ని 2026 దీపావళికి గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అలాగే రెండవ భాగం 2027 దీపావళి సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందని తెలిసింది. ఈ సినిమాలో సన్నీ డియోల్, రకుల్, లారా దత్తా వంటి ప్రముఖ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాపై పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656